


రాములోరి లగ్నం..
వేదిక సిద్ధం

సీతారాముల కల్యాణం చూతము రారండి..
శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి..
చూచువారులకు చూడముచ్చటట..
పుణ్యపురుషులకు ధన్య భాగ్యమట..
భక్తి యుక్తులకి ముక్తిప్రదమట..
కళ్యాణం చూతము రారండి..
సరి కల్యాణపు బొట్టును పెట్టి..
మణి బాసికమును నుదుటన కట్టి..
పారాణిని పాదాలకు పెట్టి..
పెళ్లి కూతురై వెలసిన సీతా కళ్యాణం
చూతము రారండి..
శ్రీ సీతారాముల కల్యాణం చూతము రారండి..

- కల్యాణ వేదిక సిద్ధం
- నేడు అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం
- భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ ఏర్పాటు
- గ్యాలరీలో ఎయిర్ కూలర్లు.. భక్తుల కోసం ఎల్ఈడీ స్క్రీన్‌లు


మోహినీ అలంకారంలో కోదండరాముడు


కోదండరాముడి కల్యాణానికి సిద్ధమైన వేదిక.. భక్తుల కోసం ఏర్పాటు చేసిన బారికేడ్లు


ప్రత్యేక ఆకర్షణగా స్వామివారి కిరీటం నమూనా

రాజంపేట/ఒంటిమిట్ట, ఏప్రిల్ 21: ఆంధ్రాభద్రాద్రి ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణోత్సవం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరగనుంది. గతంలో లాగా రాత్రి 8 గంటలకు కాకుండా ఈ ఏడాది సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల మధ్య కల్యాణాన్ని నిర్వహించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఒంటిమిట్ట కోదండరామాలయ కల్యాణోత్సవానికి దేశంలోనే విభిన్న నేపథ్యం ఉంది. అన్నిచోట్లా పగటి పూట కల్యాణం నిర్వహిస్తే ఇక్కడ మాత్రం నెలరాజు నిండు పున్నమి వెన్నెల్లో రాత్రివేళ కల్యాణం జరపడం ఓ ప్రత్యేకత. శ్రీరాముడు చైత్రశుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రంలో జన్మించాడు. అందువల్ల ఆయన పరిణయ మహోత్సవాలు అయోధ్యలోనైనా.. భద్రాద్రిలోనైనా.. దేశవ్యాప్తంగా ఏ ఇతర ప్రసిద్ధ రామాలయ క్షేత్రాలలోనైనా నవమి నాడే అభిజిత్ లగ్నంలో పగటిపూట మాత్రమే జరపడం ఆనవాయితీ. అయితే అందుకు భిన్నంగా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీరామచంద్రుడు, మహాలక్ష్మీ స్వరూపిణి సీతమ్మను పరిణయమాడే మహత్తర ఉత్సవం చైత్రశుద్ధ పౌర్ణమి నాటి రాత్రివేళ నిర్వహించడం ఏకశిలా నగరి ఒంటిమిట్టకు మాత్రమే ప్రత్యేకత.

కల్యాణ వేదిక సిద్ధం

సీతారాముల కల్యాణానికి కళ్యాణ వేదికను సర్వాంగసుందరంగా అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం సమన్వయంతో అన్నప్రసాదాలు, తాగునీరు, విద్యుత్, పుష్ప, అలంకరణలు, భద్రత, సౌండ్ సిస్టమ్, ఎల్ఈడీ టీవీలను టీటీడీ ఏర్పాటు చేసింది. టీటీడీ నిఘా, భద్రత విభాగం జిల్లా పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. అదే విధంగా వేదిక వద్ద బారికేడ్లు, రోప్‌లు, మెగా ఫ్యాన్లు కూడా టీటీడీ ఏర్పాటు చేసింది. భక్తులకు వేసవి ఉపశమనం కోసం 200కి పైగా ఎయిర్ కూలర్‌లు ఏర్పాటు చేశారు. కల్యాణ వేదికను 30 వేల కట్‌ఫ్లవర్‌లతో సహా నాలుగు టన్నుల సంప్రదాయ పుష్పాలతో తెలుగుదనం ఉట్టిపడేలా అలంకరిస్తున్నారు. దాదాపు 100 మంది నిపుణులు రెండు రోజులుగా పుష్పాలంకరణలు చేస్తున్నారు. కల్యాణానికి విచ్చేసే ప్రతి భక్తుడికి గ్యాలరీలలోనే తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదాలు పంపిణీ చేసేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

పటిష్ట భద్రతా ఏర్పాట్లు

సీతారాముల కల్యాణం సందర్భంగా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పరిశీలించి పోలీసు అధికారులు, సిబ్బందికి భద్రతా ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. సీతారాముల కల్యాణానికి పెద్దఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్‌ను నియంత్రించాలన్నారు. ఒంటిమిట్టలోని కోదండరామాలయం కల్యాణ వేదిక, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ వెంకటరాముడు, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్ఎస్‌వి కృష్ణారావు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ బి.రాజు, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, ఎస్ఐ మధుసూదన్‌రావు, సిద్ధవటం ఎస్ఐ పెద్ద ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవానికి కోటి తలంబ్రాలు

శ్రీరాముని కల్యాణానికి శ్రీచైతన్య సంఘం కోరుకొండ తూర్పు గోదావరి జిల్లా వారు ప్రతిఏటా శ్రీరామచంద్రునికి గోటితో చేసిన కోటి తలంబ్రాలు పంపించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఆదివారం తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ నుంచి అప్పారావు నేతృత్వంలో తీసుకువచ్చిన తలంబ్రాలకు టీటీడీ అర్చకులు శ్రావణ్‌కుమార్, వీణారాఘవాచార్యులు రామాలయం ఎదురుగా ఉంచి ప్రత్యేక పూజలు చేశారు.

మోహినీ అలంకారంలో జగన్మోహనుడు

కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు ఆదివారం ఉదయం మోహినీ అలంకారంలో రాములవారు జగన్మోహనకారుడిగా దర్శనమిచ్చారు. ఉదయం స్వామి వారి ఊరేగింపు వైభవంగా ప్రారంభమైంది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు, చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ స్వామి వారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది.

గరుడవాహనంపై కోదండరాముడు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు రాత్రి గరుడ వాహనంపై సీతారామలక్ష్మణులు భక్తులకు అభయమిచ్చారు. రాత్రి వాహన సేవ వైభవంగా నిర్వహించారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు.





గోటితో చేసిన కోటి తలంబ్రాలను అందచేస్తున్న దృశ్యం











చంద్రబాబు చేతుల మీదుగా..
టీడీపీ అభ్యర్థులకు బి.ఫారాలు

రాయచోటి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): రాజంపేట పార్లమెంటు పరిధిలోని తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఆదివారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు బీఫారాలు అందజేశారు. ఈ ఎన్నికల్లో పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు అందరినీ విజయవాడకు పిలిపించి అందజేశారు. జిల్లాలో మదనపల్లె అసెంబ్లీ అభ్యర్థిగా షాజహాన్‌బాష, పీలేరుకు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, రాయచోటికి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, రాజంపేటకు సుగవాసి బాలసుబ్రమణ్యం, పుంగనూరుకు చల్లా రామచంద్రారెడ్డిలకు చంద్రబాబు స్వయంగా బీఫారాలు అందజేశారు. పొత్తులో భాగంగా రైల్వేకోడూరు అసెంబ్లీ స్థానం నుంచి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ పోటీ చేస్తున్నారు. రాజంపేట పార్లమెంటు స్థానానికి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్న విషయం తెలిసిందే. ఇంటింటికీ తిరిగి టీడీపీ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు అందించే సూపర్ సిక్స్ పథకాలతో పాటు, బాబు గ్యారెంటీ పథకాల గురించి కూడా ఓటర్లకు వివరించాలని చంద్రబాబు అభ్యర్థులకు సూచించినట్లు సమాచారం.

తేలని తంబళ్లపల్లె పంచాయితీ

తంబళ్లపల్లె స్థానానికి టీడీపీ తరఫున నామినేషన్లు దాఖలు చేసిన డి.జయచంద్రారెడ్డికి ఆదివారం బీఫారం ఇవ్వలేదు. దీనిపైన అనేక రకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పార్టీ ఆశించినంత స్థాయిలో అభ్యర్థి ప్రభావం చూపడం లేదన్న అభిప్రాయం పార్టీ అధిష్టానం వద్ద ఉన్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ అభ్యర్థిని మార్చుతారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్, మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్ భార్య సరళారెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు కూడా ప్రచారంలో ఉంది. అంతేకాకుండా ప్రస్తుతం బీజేపీకి కేటాయించిన అనపర్తి టికెట్టును తెలుగుదేశం పార్టీ వెనక్కు తీసుకుని అందుకు బదులుగా బీజేపీకి తంబళ్లపల్లె టికెట్టును కేటాయిస్తారనే ప్రచారం కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఆదివారం పార్లమెంటు పరిధిలో టీడీపీ తరఫున బరిలో ఉన్న అభ్యర్థులు అందరికీ బీఫారం ఇచ్చినప్పటికీ తంబళ్లపల్లె అభ్యర్థి జయచంద్రారెడ్డికి బీఫామ్ ఇవ్వనట్లు సమాచారం. ఈ విషయంపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.


చంద్రబాబు చేతుల మీదుగా బీ.ఫారాలు అందుకున్న రాజంపేట పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులు

ఉత్తుత్తి నొక్కుడే..

- ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎక్కడన్నా..!
- ఫీజుల కోసం కళాశాలల ఒత్తిళ్లు
- సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందులు
- చంద్రబాబు పాలనలో కాలేజ్ అకౌంట్లలో డబ్బు జమ
- జగన్ పాలనలో తల్లుల అకౌంట్లలోకి
- అక్కడే అసలు సమస్య





(రాయచోటి-ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, దివ్యాంగుల వర్గాలకు చెందిన పేద విద్యార్థులను పెద్ద చదువులు చదివిస్తాం.. బీటెక్, బీఫార్మసీ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, వంటి పెద్ద చదువుల కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది. ఇదీ ముఖ్యమంత్రి కాక ముందు జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన తీయని మాట. అయితే ఆయన ముఖ్యమంత్రి కాగానే.. ఆ మాటల్లోని తియ్యదనం క్రమక్రమంగా కరిగిపోయింది. బటన్ నొక్కి డబ్బులు తల్లుల ఖాతాల్లో జమ చేశామని చెబుతున్నా డబ్బులు జమకాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2014-19 వరకు చంద్రబాబునాయుడు పాలనలో ఈ పథకంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ఆర్థికంగా స్థోమత లేని పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివారు. రాష్ట్ర ప్రభుత్వం కళాశాలల అకౌంట్లలోకే ఫీజు రీయింబర్స్‌మెంటు కింద డబ్బు జమ చేసేది. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే జగనన్న విద్యా దీవెన పథకం కింద ఫీజు రీయింబర్స్‌మెంటును అమలు చేసింది. మొదట్లోనూ.. కళాశాలలకు సక్రమంగా నిధులు విడుదల చేయలేదు. దీంతో కళాశాలలు విద్యార్థులపైన ఒత్తిళ్లు చేశాయి.

అయితే ఈ ఫీజులు ఇవ్వడాన్ని కూడా రాజకీయంగా వాడుకోవాలని వైసీపీ ప్రయత్నించింది. దీంతో కళాశాలల అకౌంట్లకు కాకుండా విద్యార్థుల తల్లుల అకౌంట్లకు ఫీజు డబ్బును రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. ఇక్కడే అసలు సమస్య మొదలైంది. తొలుత ఫీజు అకౌంట్లలో జమ అయినా.. చాలా వరకు తల్లులు ఆ డబ్బుతో ఫీజులు చెల్లించలేదు. సకాలంలో ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాలల నిర్వహణ కూడా కష్టమైంది. దీంతో కోర్సులు పూర్తయినా కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారు. సర్టిఫికెట్లు చేతికి రాకపోవడంతో ఉద్యోగ ప్రయత్నాలు చేయలేకపోతున్నారు. దీంతో అటు తల్లిదండ్రులు, విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంటు పథకంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల.. ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం అపహాస్యమవుతోందని వాపోతున్నారు.

జిల్లాలో 34,442 మంది విద్యార్థులు

2023-24 విద్యాసంవత్సరానికి జిల్లాలో 34,442 మంది విద్యార్థులు, 31,478 మంది తల్లులు జగనన్న విద్యాదీవెన పథకంలో అర్హులుగా ఉన్నారు. 34,442 మంది విద్యార్థులకు గానూ రూ.24,80,81,198 జమ చేశారు. మార్చి 1న ముఖ్యమంత్రి బటన్ నొక్కారు. అయితే వెంటనే తల్లుల అకౌంట్లలోకి ఈ నిధులు జమ కాలేదని విద్యార్థుల నుంచి ఆరోపణలు ఉన్నాయి.




నాకు ఫీజు రీయింబర్స్‌మెంటు రాలేదు..



ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుందని సచివాలయ సిబ్బందిని సంప్రదించమన్నారు. నా దగ్గర ఉన్న అన్ని పత్రాలను సమర్పించాను. అయినా నాకు రాలేదు. నాతో పాటు చదువుకుంటున్న తోటి విద్యార్థుల్లో కొందరికి మాత్రమే వచ్చింది. నాకు రాలేదు. ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇస్తుందని ఆశపడ్డాము. చివరకు నిరాశే మిగిలింది.

- భోగరాజు నవ్య, రైల్వేకోడూరు

ముందు పద్ధతే బాగుండేది..



డిగ్రీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో ముందు పద్ధతే బాగుండేది. ఇప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమౌంట్ తల్లుల అకౌంట్లకు వేయడం ఒకసారి. ఇంకోసారి విద్యార్థి తల్లి జాయింట్ అకౌంట్‌లో వేయడం, వాళ్లిద్దరూ కలిసి బ్యాంకుకు వెళ్లి డబ్బు డ్రా చేసుకొని కాలేజీకి వెళ్లి కట్టడం ఇలా సమయం వృథా అవుతోంది. అంతేగాక విద్యార్థికి ఒకరోజు కళాశాల తరగతులు తప్పిపోతున్నాయి. పనీపాట వదిలేసి తల్లులు బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

- బి.మధు, వేంపల్లె గ్రామం, మదనపల్లె మండలం

వస్తుందో.. రాదో తెలియదు..



ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుందో రాదో, తెలియ దు. మీరు కట్టేయండి అన్నారు. నా కొడుకు తిరుపతి యూనివర్సిటీలోని ఫార్మసీ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మొదటి సంవత్సరం ఫీజుగా రూ.46 వేలు కట్టమన్నా రు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుంది. కదా సార్ అని అడిగితే.. అది వస్తుందో రాదో మాకు తెలియదు. వచ్చినా అది మీ అకౌంట్‌లోకే కదా పడేది. అప్పుడు చూసుకోండి, ఇప్పుడు ఫీజు కట్టకపోతే మీ పిల్లాడిని పరీక్షలు రాయనివ్వం అన్నారు. దీంతో చేసేది లేక రూ.46 వేలు ఫీజు కట్టేశా.

- జాకీర్, పీలేరు

సక్రమంగా అందక ఇబ్బందులు పడుతున్నాం..



ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా అందక చదువులో ఇబ్బందులు పడుతున్నాం. గతంలో రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నేరుగా కళాశాల ఖాతాకు వెళ్లేది. అప్పుడు కళాశాల వారు మమ్మల్ని ఫీజులు అడిగేవారు కారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బటన్‌లు నొక్కుతున్నారే కానీ ఆ డబ్బులు కూడా సకాలంలో ఖాతాల్లో జమ కావడం లేదు. దీంతో కళాశాల యాజమాన్యాలు ఫీజు కట్టమని ఒత్తిడి చేస్తున్నాయి.

- సి.కుమార్, వెటర్నరీ డిప్లమా విద్యార్థి, రాయచోటి

ఎన్నికల ప్రచారంలో ఉపాధి సిబ్బంది

● జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు



గొర్లముదివేడులో ఎన్నికల ప్రచారంలో ఫీల్డ్ అసిస్టెంట్ రవీంద్రారెడ్డి

రాయచోటిటౌన్, ఏప్రిల్ 21: జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, వలంటీర్లు స్వామి భక్తిని చాటుకుంటూ వైసీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కుతూ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో జోరుగా తిరుగుతున్నారు. ఈ క్రమంలోనే రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా పలు మండలాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకుల వెంట తిరుగుతూ అధికార పార్టీకి అంటకాగుతున్నారు. వారిలో ప్రధానంగా లక్కిరెడ్డిపల్లె మండలం కుర్నూతల ఫీల్డ్ అసిస్టెంట్ జగన్‌మోహన్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఫీల్డ్ అసిస్టెంట్ బాబ్జీ, సంబేపల్లె మండలం శెట్టిపల్లె ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్, రాయచోటి మండలం గొర్లముదివేడు, ఫీల్డ్ అసిస్టెంట్ రవీంద్రారెడ్డిలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ అధికార పార్టీ తరఫున ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఆ నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్లపై శనివారం టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ ఉపాధి కూలీలను ప్రభావితం చేసే ఫీల్డ్ అసిస్టెంట్‌లపై ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో జిల్లా ఎన్నికల అధికారిని కోరారు.



సంబేపల్లె మండలంలో ఎన్నికల ప్రచారంలో శెట్టిపల్లె ఫీల్డ్‌అసిస్టెంట్ సుమన్



లక్కిరెడ్డిపల్లెలో ప్రచారంలో ఫీల్డ్ అసిస్టెంట్ బాబ్జీ, కుర్నూతల ఫీల్డ్ అసిస్టెంట్ జగన్‌మోహన్‌రెడ్డి

పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయండి

● జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్

రాయచోటిటౌన్, ఏప్రిల్ 21: పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూములలో భద్రపరిచేందుకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన రాయచోటి పట్టణంలోని సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను ఎస్పీ కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ వీటీ రాజ్‌కమల్, డీఆర్‌వో సత్యనారాయణ, ఆర్డీవో రంగస్వామిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై దృష్టి సారించి త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో టేబుళ్ల ఏర్పాటు, రాజకీయ పార్టీల ఏజెంట్లు కూర్చునేందుకు చుట్టూ బారికేడింగ్, అభ్యర్థులు, ఏజెంట్లు వచ్చి వెళ్లేందుకు ప్రత్యేక దారి, రిసెప్షన్ సెంటర్ తదితర ఏర్పాట్లు ఈసీ సూచించిన నిబంధనల మేరకు ప్రణాళికాబద్ధంగా ఉండాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఎలాంటి లోటు పాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల దగ్గర కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తుతో నిరంతర నిఘా ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ సరళి పూర్తి చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల గదులను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

కనుమరుగవుతున్న నల్లబంగారం

● గ్రామాల్లో అంతరించిపోతున్న చెరకు సాగు
● విక్రయాలపై ప్రభుత్వం ఆంక్షలు
● ఆశ కొద్దీ పండించినా భారీగా నష్టపోతున్న రైతులు





క్రసర్‌లో చెరకులు పెడుతున్న కూలీలు

బి.కొత్తకోట, ఏప్రిల్ 21: ఏడాదికోసారి పెద్ద మొత్తంలో నగదు చేతికందించి రైతు కుటుంబాలకు ఆసరాగా నిలిచిన చెరకుసాగు క్రమేపీ కనుమరుగైపోతోంది. గతంలో గ్రామాలలో వేసవి వస్తే చెరకుగడులు, ఉడుకుబెల్లం, నక్కీలుబంక అంటూ పిల్లా, జల్లా గానుగిండ్ల వైపు ఎగబడేవారు. రైతులు చేసే అప్పులు సైతం పంటమీద ఇస్తాం... అని చెప్పేవారు. చెరకు తోటలకు ప్రసిద్ధి చెందిన పలు గ్రామాల్లో చెరకు రైతుల ఇళ్లలో వందల గోనుల నల్లబెల్లం నిల్వ వుండేది. ఇంటికొచ్చిన బంధువులకు బెల్లం కాఫీ, బెల్లం వంటకాలు చేసిపెట్టి, వెంటకూడా ఇచ్చి పంపేవారు... ఇదంతా గతం.

ప్రస్తుతం చెరకుతోటలు ఏ గ్రామంలో వున్నాయో అని వెతకాల్సి వస్తోంది. ఇప్పటి పిల్లల్ని తీసుకెళ్లి నల్లబెల్లం తయారు చేసే విధానం ఇదీ అని చూపించాల్సి వస్తోందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ చెరకు సాగు భారీగా తగ్గిపోవడానికి పలు కారణాలు ఉన్నాయి.

ఫలసాయం అమ్ముకోలేని దుస్థితి

ధరల హెచ్చుతగ్గులు ఎలా వున్నా మిగతా పంటల లాగా చెరకు ఫలసాయాన్ని రైతులు అమ్ముకోలేని దుస్థితి రావడమే ప్రధాన సమస్యగా చెప్పవచ్చు. గతంలో ప్రభుత్వమే సారా తయారీ కోసం నల్లబెల్లం కొనుగోలు చేసేది. వ్యాపారులు పల్లెలలో కొనుగోలు చేసి డిమాండును బట్టి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు. సంతలలో అమ్ముకున్నా, దుకాణాలలో నిల్వవుంచి అమ్ముకున్నా సమస్య వుండేది కాదు. ఇప్పుడు అలా కాదు. నల్లబెల్లాన్ని ప్రభుత్వం కొనదు, వ్యాపారులు తరలించరాదు, నిల్వ ఉంచరాదంటూ ప్రభుత్వం ఆంక్షలు విధించింది. దీనికి సంబంధించి కేసులు కూడా నమోదైన సందర్భాలున్నాయి. దీంతో చేసేది లేక క్రమేపీ చెరకుసాగును రైతులు తగ్గిస్తున్నారు.

భారీగా తగ్గిపోయిన సాగు విస్తీర్ణం

జిల్లాలోని పడమటి మండలాలైన పీటీఎం, బి.కొత్తకోట, ములకలచెరువు, తంబళ్లపల్లె, పెద్దమండ్యం తదితర ప్రాంతాల్లో వేల ఎకరాల్లో వుండే చెరకుసాగు నేడు నామమాత్రంగా మారి కనుచూపు మేరలో లేకుండా పోయింది. నల్లబెల్లం విక్రయాలపై ఆంక్షలు ఉండటంతో గానుగలు ఆడి నల్లబెల్లం తయారీని ఆపి, పుంగనూరులో ప్రారంభమైన వాణీ షుగర్స్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో ఒప్పందం కుదుర్చుకుని రైతులు చెరకును నేరుగా ఫ్యాక్టరీకి తరలించేవారు. కొన్నేళ్లు ఈ చెరకు ఎగుమతి కొనసాగడంతో రైతులకు ఎంతోకొంత గిట్టుబాటు అయ్యేది. కారణం ఏదైనా యాజమాన్యం ఆ ఫ్యాక్టరీని మూసేసింది. దీంతో చెరకు కొనేవారు లేరు... నల్లబెల్లం ఆడకూడదు. ఇక చెరకు సాగు ఎందుకంటూ రైతులు మానేయాల్సిన దుస్థితి నెలకొంది.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి..

ప్రభుత్వ నిబంధనల వల్ల మేము బాగా నష్టపోతున్నాం. లాభసాటిగా లేకున్నా పంటమీద ఇష్టంతో మొండిగా సాగుచేస్తున్నాం. కొనే వ్యాపారులు ఉన్నా భయంతో కొందరు ముందుకు రావడం లేదు. గుట్టుగా కొనేవారు ఈ సాకు చూపి తక్కువ రేటుకు అడుగుతారు. చూసి చూసి ఆ రేటుకు విక్రయించలేము. అలా అని ఇంట్లో పెట్టుకోలేము. ఇప్పుడు ఒక బెల్లంముద్ద ధర అంగట్లో రూ. 110-130 వరకు వుంది. మా దగ్గర మాత్రం రూ. 70-80కే అడుగుతారు. ఈ బాధలు పడలేక చెరకు తోటలు సాగు చేయడం లేదు. ప్రభుత్వం ఆదుకుంటే సాగు చేసేందుకు మక్కువ చూపుతాం.



- శ్రీనాథ్‌రెడ్డి, చెరుకురైతు, శీతోళ్లపల్లె, బి.కొత్తకోట

నష్టపోతున్న రైతులు

చెరకు పంటపై మక్కువతో అరకొరగా సాగుచేస్తున్న రైతులు సైతం సరైన దిగుబడి లేక, ఉన్న దాన్ని అమ్ముకోలేక భారీగా నష్టపోతున్నారు. ప్రస్తుతం ఎటువంటి రసాయనిక పదార్థాలు లేని గ్రామీణ తయారీ నల్లబెల్లానికి డిమాండ్ వున్నప్పటికీ బహిరంగ మార్కెట్ లేకపోవడంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. 11 నెలల పాటు కాపుకాచి పంట పండించి, రాత్రింబవళ్లు కష్టపడి బెల్లం తయారీ చేస్తే నష్టాలు తప్పడం లేదని చెరకు రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఆంక్షలు సడలిస్తే బెల్లం క్రయ, విక్రయాలు పెరిగి చెరకుసాగు వైపు రైతులు మళ్లే అవకాశం వుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



చెరకు పాలను బెల్లంవంట కోసం వేడి చేస్తున్న దృశ్యం



దోనిలో బెల్లం తయారు చేస్తున్న దృశ్యం

కల్యాణానికి ఏర్పాట్లు సిద్ధం : కలెక్టర్

కడప(కలెక్టరేట్)/క్రైం, ఏప్రిల్ 21: ఒంటిమిట్ట కోదండరాముడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే కల్యాణోత్సవానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిందని కలెక్టర్ విజయరామరాజు తెలిపారు. టీటీడీ అధికారుల సమన్వయంతో జిల్లా యంత్రాంగం ఆరోగ్య భద్రతా చర్యలను చేపడుతోందని, ప్రతి ఒక్కరూ స్వీయ పరిశుభ్రత, ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. కాగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సంబంధించి అన్ని ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ గణేశ్‌కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్‌చంద్‌ల పర్యవేక్షణలో పూర్తి చేశారన్నారు. బ్రహ్మోత్సవాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం 100 ప్రత్యేక బస్సులను పలు ముఖ్య ప్రదేశాల నుంచి రూట్ల వారీగా కేటాయించినట్లు ఏపీఎస్ ఆర్టీసీ రవాణా అధికారి గోపాలరెడ్డి తెలియజేశారు. కడప డిపో నుంచి 35, పులివెందుల నుంచి 10, బద్వేలు నుంచి 20, జమ్మలమడుగు నుంచి 10, మైదుకూరు నుంచి 5, ప్రొద్దుటూరు నుంచి 20, ఇతర రీజియన్ డిపోల నుంచి 40, రాజంపేట నుంచి 30, రాయచోటి నుంచి 10 బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు.

వాహనాల దారి మళ్లింపు

సీతారాముల కల్యాణోత్సవం నేపథ్యంలో ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లించినట్లు ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి అమలులో ఉంటుందని, భక్తుల వాహనాలు తప్ప ఇతర వాహనాలకు అనుమతి లేదన్నారు. కడప నుంచి తిరుపతికి వైపు వెళ్లే వాహనాలు కడప ఆలంఖాన్‌పల్లి ఇర్కాన్ సర్కిల్ నుంచి ఊటుకూరు సర్కిల్ రాయచోటి మీదుగా తిరుపతికి వెళతాయి. తిరుపతి నుంచి కడప వైపు వచ్చే భారీ వాహనాలు రేణిగుంట నుంచి రాయచోటి మీదుగా కడపకు చేరుకుంటాయి. అలాగే రైల్వేకోడూరు, రాజంపేట నుంచి వచ్చే వాహనాలు కూడా రాయచోటి మీదుగా కడపకు చేరుకుంటాయి. రాజంపేట నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలు సాలాబాదు మీదుగా ఇబ్రహీంపేట మాధవరం మీదుగా కడపకు చెరుకునేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కాగా, రాజంపేట నుంచి వచ్చే ద్విచక్రవాహనాలకు సాలాబాద్ సమీపంలో 5 ప్రాంతాల్లో, కడప నుంచి వచ్చే వాహనాలు కల్యాణ వేదికకు సమీపంలో 10 చోట్ల పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కలగా.. అప్సా జ్యూస్ పరిశ్రమ..!

● ఆందోళన చేసినా పునఃప్రారంభం ఊసేలేదు ● హామీ ఇచ్చి... చేతులు దులుపుకున్న వైసీపీ ప్రభుత్వం ● పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

రైల్వేకోడూరు, ఏప్రిల్ 21: రైల్వేకోడూరు ప్రాంతం పండ్ల తోటలకు ప్రసిద్ధి. ఇక్కడ మామిడి 20 వేల హెక్టార్లు, అరటి 18 వేల హెక్టార్లు, బొప్పాయి 20 వేల హెక్టార్లు, జామ 8 వేల హెక్టార్లు, సపోటా 2 వేల హెక్టార్లు, దానిమ్మ 4 వేల హెక్టార్లలో ఇక్కడి రైతులు పండిస్తున్నారు. పండ్లు అత్యధికంగా పండిస్తున్న ఈ ప్రాంతంలో అనంతరాజుపేట అప్సా జ్యూస్ ఫ్యాక్టరీ పునఃప్రారంభ వ్యవహారం ఎందుకనో ముందుకు సాగడం లేదు. ఎన్నికల హామీల్లో ప్రతిసారి నాయకులు పరిశ్రమ పునఃప్రారంభానికి కృషి చేస్తామని చెప్పినా పురోగతి సాధించలేదు. ఈ ఫ్యాక్టరీ కలగా మిగిలిపోతుందా అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అనంతరాజుపేట అప్సా జ్యూస్ ఫ్యాక్టరీలో తయారుచేసిన జ్యూస్‌లు, జామ్‌లు, కూల్‌డ్రింక్స్ తదితరవి దక్షిణ భారతదేశంలోనే భారీఎత్తున అమ్మకాలు చేశారు. ఎక్కువగా చిత్తూరు జిల్లాలో వ్యాపారం పుంజుకుంది. తయారుచేసిన జ్యూస్‌లు, కూల్‌డ్రింక్‌లు విపరీతంగా అమ్ముడుబోయాయి. గతంలో వీటికి పెద్ద డిమాండు ఉండేది. నాణ్యత ప్రమాణాలకు తక్కువగా లేకుండా చేసేవారు. విపరీతమైన రుచి, నాణ్యత అందించారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎక్కువగా అరటి, మామిడి, బొప్పాయి, జామ, సపోటా తదితర పండ్లను ఇక్కడి రైతులు పండిస్తున్నారని ఇక్కడ జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని అప్పటి పాలకులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు.

రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట గ్రామంలో జ్యూస్ ఫ్యాక్టరీని ప్రారంభించడానికి అక్కడి రైతులు అంగీకరించారు. కోట్లు విలువ చేసే 5 ఎకరాల స్థలాన్ని కూడా పంజం కుటుంబీకులు ఉచితంగా ఇచ్చారు. దీంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వ ఆధీనంలోకి స్థలాన్ని తీసుకుని జ్యూస్ పరిశ్రమకు అనుమతి ఇచ్చారు. 1955లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో జ్యూస్ పరిశ్రమను స్థాపించారు. జ్యూస్ పరిశ్రమను అప్పటి దేశ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించడంతో జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. 1968లో ఏపీ ఆగ్రోస్ వారు జ్యూస్ పరిశ్రమను ఆధీనంలోకి తీసుకుని నడిపారు. రైతులు పండించే మామిడి తదితర పండ్లను తీసుకొచ్చి జ్యూస్ ఫ్యాక్టరీకి రైతులు సరఫరా చేసేవారు. కార్మికులు కాయలను మాగబెట్టి జ్యూస్, క్రష్, జామ్, పండ్ల రసాలు తయారు చేసేవారు. ఫ్యాక్టరీ యాజమాన్యం అనంతరాజుపేట వద్ద కూల్‌డ్రింక్స్ స్టాలు ఏర్పాటు చేశారు. ఎక్కువగా మహారాష్ట్ర, తమిళనాడు, కడప, రాజంపేట తదితర ప్రాంతాలవాసులు అప్సా కూల్‌డ్రింక్స్‌ను సేవించేవారు. తక్కువ ధరకు అమ్మకాలు చేసేవారు. చిత్తూరు, తిరుపతి, రైల్వేకోడూరు, రాజంపేట, కడపతో పాటు, చిత్తూరు, తమిళనాడు ప్రాంతాలకు అప్సాజ్యూస్‌లు వెళ్లేవి. దీంతో అమ్మకాలు ముమ్మరంగా జరిగాయి. పులివెందుల నుంచి చీని, కేరళ నుంచి పైనాపిల్, బెంగుళూరు నుంచి ద్రాక్ష, రైల్వేకోడూరు ప్రాంతం నుంచి అరటి, మామిడి కాయలు తీసుకుని జ్యూస్‌లు తయారు చేసేవారు. యాజమాన్యంలో ఉన్న లోపాలు, మార్కెటింగ్ పడిపోవడం, నష్టాలు రావడం తదితర కారణాలతో ఫ్యాక్టరీ 1997లో మూతపడడంతో వెయ్యి మంది కార్మికులు వీధినపడ్డారు.

ఆ తర్వాత ఓ రాజకీయ నాయకుడు ఫ్యాక్టరీని లీజుకు తీసుకుని కొంతకాలం నడిపారు. అయితే ఆయన కూడా నష్టాలు చూడడంతో మరొకరికి ఇచ్చేశారు. వారుకూడా నడపలేకపోవడంతో మళ్లీ మూసేశారు. ఫ్యాక్టరీ మూతపడి అందులో ఉన్న యంత్రాలు కూడా తుప్పుపట్టాయి. ప్రస్తుతం ఏపీ ఆగ్రోస్ సంస్థ వారు అప్సా జ్యూస్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని గత నాలుగేళ్ల కిందట రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఇక్కడి రైతులు అప్సా జ్యూస్ ఫ్యాక్టరీని ప్రారంభించాలని కోరారు. ఇందుకు ఏపీ ఆగ్రోస్ సంస్థవారు కూడా స్పందించారు. ఫ్యాక్టరీని ప్రారంభించాలంటే సుమారు రూ.7 కోట్లు కావాలని ప్రతిపాదనలు చేసినట్లు తెలిసింది. ఇందుకు ఏపీ ఆగ్రోస్ సంస్థవారు ఫ్యాక్టరీ ఆవరణాన్ని పరిశుభ్రంగా చేయడంతో పాటు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాజెక్టు నివేదికలు ప్రభుత్వానికి పంపే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కువగా చిత్తూరు జిల్లాలో జ్యూస్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. దీంతో అక్కడున్న సౌకర్యాలు, అమ్మకాలు తదితరవాటిని పరిశీలిస్తున్నారు. గత మూడేళ్ల క్రితం రైల్వేకోడూరుకు చెందిన నాయకులు కొందరు ఏపీ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మధుసూధన్‌రావును కలసి చర్చలు నిర్వహించారు. ఈయన కడప జిల్లా వాసి కావడంతో ఫ్యాక్టరీ పునఃప్రారంభం కావడానికి మార్గం సుగమం అవుతుందని ఇక్కడి రైతులు ఆశించారు. కానీ అడుగు ముందుకు పడడం లేదు. జనసేన, సీఐటీయూ తదితర పార్టీలు నాయకులు పరిశ్రమను పునఃప్రారంభించాలని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. కొత్త ప్రభుత్వం అయినా జ్యూస్ పరిశ్రమను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఇక్కడి రైతులు కోరుతున్నారు.



మూతపడిన అప్సా జ్యూస్ పరిశ్రమ ప్రధాన యూనిట్



పరిశ్రమను ప్రారంభించాలని ఆందోళన చేస్తున్న జనసేన నాయకులు (ఫైల్)

రోజుకు 1.5 లక్షల ప్రొడక్షన్ తీసేవాళ్లం

- శెట్టెప్ప, జ్యూస్ పరిశ్రమ మాజీ ఉద్యోగి



రోజుకు జ్యూస్ పరిశ్రమలో 1.5 లక్షల ప్రొడక్షన్ తీసేవాళ్లం. రైతుల దగ్గర కాయలు తీసుకుని మాగబెట్టి జ్యూస్‌లు, జామ్‌లు, చేసేవారు. అప్సా కూల్‌డ్రింక్స్‌కు మంచి డిమాండు ఉండేది. నష్టాలు వస్తున్నాయని పరిశ్రమను మూసివేశారు. బలవంతంగా వీఆర్ఎస్ ఇచ్చారు. అప్పట్లో 36 మందిని తీసివేయడంతో కార్మికులు, ఉద్యోగులు వీధిన పడ్డారు.

పరిశ్రమను స్థాపిస్తే రైతులకు మేలు

- క్రిష్ణారెడ్డి, అనంతరాజుపేట, అరటి రైతు



జ్యూస్ పరిశ్రమను స్థాపిస్తే రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. గతంలో ఒకటో, రెండో పంటలు పండించేవారు. ప్రస్తుతం చాలా రకాల పండ్లు పండిస్తున్నారు. అందులోనూ సేంద్రియ వ్యవసాయంతో పంటలు సాగు చేస్తున్నారు. కాయలు నాణ్యత ప్రమాణాలతో ఉన్నాయి. ప్రజాప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకుని ప్రారంభించాలి.

అధికార పార్టీ నాయకులకే

కల్యాణోత్సవం పాసులు

ఒంటిమిట్ట, ఏప్రిల్ 21: ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణోత్సవానికి జిల్లా యంత్రాంగం వీఐపీ, వీవీఐపీ పాసులను ముద్రించింది. వీఐపీ పాసులు ఎన్ని ముద్రించారు అన్నది గోప్యంగా ఉంచడం అనుమానాలకు తావిస్తోంది. వీఐపీ కేటగిరీలో ప్రెస్ గ్యాలరీ, వీఐపీ గ్యాలరీ, వీవీఐపీ గ్యాలరీలన్నీ విభజించి కల్యాణోత్సవం రోజున ప్రోటోకాల్ ప్రకారం పంపిణీ చేయడం ఆనవాయితీ. ఎలక్షన్‌కోడ్ నేపథ్యంలో ప్రోటోకాల్ పక్కన పెట్టి జిల్లా యంత్రాంగం అధికార పక్షం చెప్పిన వారికి పాసులు ఇవ్వడం విమర్శలకు తావిస్తోంది. జిల్లా పరిషత్, కలెక్టరేట్‌లో పనిచేసే ఉన్నత స్థాయి అధికారుల ద్వారా అధికార పార్టీ నాయకులకు పెద్దఎత్తున పాసులను తరలించినట్లు సమాచారం. ఎలక్షన్ కోడ్ ఉన్నదని ప్రచారం చేస్తూనే, అధికారపార్టీకి అనుకూలంగా కింది స్థాయి అధికారులు పాసులు పంపిణీ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల్లో మీడియా ప్రతి నిధులకు ప్రత్యేకంగా పాసులు మంజూరు చేసే అధికారులు ఈ ఏడాది అధికార పార్టీకి చెందిన పత్రికకు, తమకు నచ్చిన వారికి మాత్రమే పాసులు ఇవ్వడంతో సమాచార శాఖ అధికారులపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక విలేకర్ల పేరు చెప్పుకొని బయటి వ్యక్తులకు పాసులు ఇవ్వడంపై స్థానికంగా ఉన్న మీడియా ప్రతినిధులు స్థానిక అధికారులను ప్రశ్నించారు.

వ్యక్తిపై ఆగంతకుల దాడి

బద్వేల్‌రూరల్, ఏప్రిల్ 21: మండల పరిధిలోని కొంగలబీడ్ సమీపంలో చెరువుకట్టపై మోటారు బైకుపై వస్తున్న ఓ వ్యక్తిని ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి జేబులో ఉన్న సెల్‌ఫోన్ లాక్కెళ్లినట్లు బాధితుడు రూరల్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రవికుమార్ వివరాల మేరకు.. స్థానిక సిద్దవటంలో ఉన్న రాధాకృష్ణారెడ్డి కోనసముద్రం గ్రామంలో ఉన్న బంధువుల ఇంటి వద్దకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో కొంగలబీడ్ చెరువు కట్టవద్దకు రాగానే ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు మోటారు బైకును ఆపి అతనిపై దాడి చేసి జేబులో ఉన్న సెల్‌ఫోన్‌ను లాక్కెళ్లారని తెలిపారు. ఆగంతకుల దాడిలో రాధాకృష్ణారెడ్డి నుదుటిపై గాయమైనట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఓటర్లకు చీరలు పంపిణీ

చిన్నమండెం, ఏప్రిల్ 21: మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీలో అధికార పార్టీకి చెందిన ఒక గ్రామ స్థాయి నాయకుడు మహిళా ఓటర్లను ఇంటి వద్దకే పిలిపించుకొని చీరలు పంపిణీ చేశారు. ఆ నాయకుడు వచ్చిన మహిళా ఓటర్లకు అభివృద్ధి కార్యక్రమాలు కావాలంటే మళ్లీ వైసీపీకి ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఒక్కో మహిళకు ఒక్కో చీర చొప్పున పంపిణీ చేశారు. వలంటీర్లను ఎన్నికల కమిషన్ ఎన్నికలకు దూరంగా ఉంచడంతో వలంటీర్ వ్యూహం ఫలించక ఓటమి భయంతో వైసీపీ నాయకులు ఇలా ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మహబూబ్‌బాషా

బి.కోడూరు, ఏప్రిల్ 21: మండల పరిధిలోని బద్వేల్, పోరుమామిళ్ల మెయిన్ రోడ్డు ఐతరం గ్రామ సమీపాన పల్సర్ బైక్‌లో వెళుతున్న మహబూబ్‌బాషా అదుపు తప్పి కిందపడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బద్వేల్ పట్టణం శివానగర్‌కు చెందిన ఈయన మద్దిమాను గుర్రప్పస్వామి దగ్గరకు పోయి తిరిగి ఇంటికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ విషయమై బి.కోడూరు ఎస్ఐ జయరాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో ఫైబర్ నెట్‌వర్క్ ఉద్యోగి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఫైబర్ నెట్‌వర్క్ ఉద్యోగి

కమలాపురం(రూరల్), ఏప్రిల్ 21: మండల పరిధిలోని కొండాయపల్లె గ్రామానికి చెందిన గుండం మైసూరారెడ్డి ఏపీ ఫైబర్ నెట్‌వర్క్ సంస్థలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఆదివారం కొండాయపల్లెలో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె రమ్యతారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండం మైసూరారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ ఇలా ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని, ఇది ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఇతనిపై ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

రాజంపేటను జిల్లా కేంద్రం చేసి తీరుతా..

● ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటా ● దుర్భిక్ష పరిస్థితులను సైతం ఎదుర్కొంటా.. ● గడ్డిని పెంచి తద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేస్తా..
● గల్ఫ్ దేశాలకు వలసలను అరికడతా.. ● ఉద్యాన పంటల ఆధారిత పరిశ్రమలను నెలకొల్పుతా.. ● వారసత్వ రాజకీయాలకు దూరంగా ఉంటా...
● ప్రజాసేవతో సుగవాసి మార్క్‌ను నిలబెట్టుకుంటా ● మా అమ్మ నేర్పిన క్రమశిక్షణకు కట్టుబడతా.. ● నా శ్రీమతి ఓపిక, సహనం, మంచితనమే నాకు స్ఫూర్తిదాయకం
● ఆంధ్రజ్యోతితో రాజంపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

రాజంపేట, ఏప్రిల్ 21 : చూడచక్కని సహజత్వం.. హంగు ఆర్భాటం లేని జీవన విధానం.. తెలుగుతనం ఉట్టిపడే ఎంతో నిండుదనం.. ఆచితూచి మాట్లాడే నైజం.. తోటి మనిషిని ఎంతో గౌరవించే మనస్తత్వం... అన్నింటికీ మించి ఎవ్వరినీ నొప్పించని సున్నితత్వం.. కొండ మీద పడిపోతుందని తెలిసినా అదరని బెదరని ధీరత్వం ఆయన సొంతం. ఆయనే ఆరడుగుల రాజంపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం.. తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదివారం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నుంచి పార్టీ బి.ఫారం తీసుకోవడం, ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆంధ్రజ్యోతి ఆయనతో ప్రత్యేక ఇంటర్వ్యూ.

● ప్రజాసేవ చేయాలని బలమైన సంకల్పముండే నాయకుడు ఉండాలే కానీ. సంకల్పంతో నడుం బిగించి ముందుకెళితే ప్రతి ఒక్కరికీ అన్ని రకాలా మేళ్లు చేయవచ్చు. వర్షం పడక తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఎదురైనా వ్యవసాయం చేసుకోలేని దయనీయ పరిస్థితుల్లో ఉన్నా కూడా దానిని ఎదుర్కొని సులభంగా ప్రజలను ఆదుకోవచ్చు. అతి తక్కువ నీటి సౌలభ్యమున్న ప్రాంతాల్లోని బీడు భూముల్లో గడ్డిని పెంచి గడ్డి ఆధారిత గ్యాస్ పరిశ్రమను ఏర్పాటు చేయవచ్చు. ఈ గడ్డిని పెంచడం, గ్యాస్ పరిశ్రమను నడపడం మహిళలతోనే చేయించవచ్చు. తద్వారా అనేక పరిశ్రమలను ఓ గడ్డి పెంచడం ద్వారానే ఏర్పాటు చేసి వేలాది మంది నిరుద్యోగ మహిళలకు, గృహిణులకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. ఈ నమ్మకం నాకుంది. ఆల్విన్ లాంటి పరిశ్రమల స్థానంలో పెద్ద పెట్టుబడి లేకుండా ప్రభుత్వం ముందుకొస్తే ప్రభుత్వ ఆధారిత గ్యాస్ పరిశ్రమను, లేదా ప్రైవేటు వ్యక్తులు ముందుకు వస్తే ప్రైవేటు పరిశ్రమను ఏర్పాటు చేస్తా. ఈ నియోజకవర్గంలో కావలసిన నీటి వనరులైన నదులు, చెరువులు ఎన్నో ఉన్నాయి. లక్షలాది ఎకరాల భూమి సాగు కాకుండా ఉంది. నీరుంటే వ్యవసాయం చేసుకోవచ్చు.. లేదంటే గడ్డి పెంచి గ్యాస్ పరిశ్రమను పెట్టుకోవచ్చు. అదే విధంగా ఈ ప్రాంతంలో పండే అరటి, మామిడి, బొప్పాయి లాంటి ఉద్యానపంటల ఆధారితంగా మరో అనేక పరిశ్రమలను నెలకొల్పవచ్చు. దీనికి సంబంధించిన ప్రణాళిక నా వద్ద ఉంది.

● రాజంపేట, రాయచోటి, కోడూరు ప్రాంతాల నుంచి పేదలందరూ గల్ఫ్ దేశాలకు వెళ్లిఉన్నారు. ఈ గల్ఫ్‌కు వెళ్లిన కుటుంబాల జీవితం దయనీయం. వృద్ధాప్యంలోని తల్లిదండ్రులు మన ప్రాంతంలో.. వారి బిడ్డలు గల్ఫ్‌లో ఉంటారు. అసలు మానవ సంబంధాలే వీరికి ఉండవు. తల్లి, తండ్రి, అమ్మ, నాన్న అనే సంబంధాలు కూడా ఉండవు. ఇక్కడ జీవనాధారం లేక ఎక్కువ పైసలొస్తాయని గల్ఫ్ దేశాల్లో మనవారు వేలాది మంది వెళ్లి అక్కడ అనేక ఇబ్బందులు పడుతూ చేయలేని పనులన్నీ చేసి జీవితాలను త్యాగం చేసుకుంటున్న వారి కోసం నేను ఎంత వరకైనా పోరాడుతా.. వారి వలసలను ఆపి వారి కోసం ప్రత్యేక ఉపాధి అవకాశాలను ఏర్పాటు చేసి సాయంత్రమైతే కుటుంబమంతా కలిసి ఒకచోట చేరి ఆత్మీయ అనురాగాలతో బువ్వ తింటూ ఆనందంగా జీవించడానికి నా శాయశక్తులా కృషి చేసి విజయం సాధిస్తా.

● నేను.. సహజత్వానికే ప్రాధాన్యతనిస్తా.. హంగు ఆర్భాటాలకు, ఊకదంపుడు ఉపన్యాసాలకు తావుండదు. తక్కువ మాట్లాడతా.. ఎక్కువ పనిచేస్తా.... కులమతాలకతీతంగా అందరికీ సేవచేస్తా.. మా తాత సుగవాసి వెంకటస్వామి. మా అవ్వ కాంతమ్మ.. మా తాత రాయచోటిలో తొలి ఆయిల్ మిల్ పెట్టిన వ్యాపారవేత్త.. బొగ్గులారీలు పెట్టి వ్యాపార రంగంలోకి ప్రవేశించాడు. చెనిక్కాయనూనె మిషన్ పెట్టింది మా తాతే.. మా తాత అన్నదమ్ములు నలుగురు. వారందరూ వ్యాపారస్తులే.. మా తండ్రి సుగవాసి పాలకొండ్రాయుడు.. నలభై ఏళ్లుగా రాజకీయాలు చేస్తున్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపీగా గెలుపొందారు. నేను రెండుసార్లు జడ్పీటీసీగా గెలుపొంది జడ్పీ వైస్ చైర్మన్‌గా, కొద్ది రోజులు జడ్పీ చైర్మన్‌గా పనిచేశాను. ఒకసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందాను. మా తండ్రి సామాన్యులకు అతి దగ్గరగా ఉన్న నేత.. అర్ధరాత్రైనా అతి సామాన్యుడు మా తండ్రి దగ్గరకు వచ్చి చనువుగా ఏ పనైనా చేసుకుని వెళుతుంటాడు. అప్పటికీ ఇప్పటికీ... ఆయన నుంచి నా వరకు పేదవాడే మా శ్వాస.. ధ్యాస. మాది పేదలకు నచ్చిన కుటుంబం.. మా తాత నన్ను పెద్ద మనుమడిగా ఎంతో అల్లారుముద్దుగా పెంచేవాడు. మా తాతలందరూ తెల్లపంచె, తెల్ల చొక్కా వేసుకుని తెలుగుతనం ఉట్టిపడేలా ఉండేవారు. మా తాతలను బట్టి మా నాన్న... మా నాన్న నుంచి నేను కూడా తెల్ల పంచె, తెల్ల చొక్కా వేసుకుని అందరికీ ఆదర్శంగా ఉంటాం.

● మా తల్లి శమంతకమణి.. ఆమె పుట్టింది రైల్వేకోడూరులో. ఆమె ఆదర్శ మహిళ. నీతి, నిజాయితీకి, క్రమశిక్షణకు మారుపేరు. నా శ్రీమతి సునీత మంచితనానికి, మానవత్వానికి మారుపేరు.. ఆమె ఓపిక, సహనం నాకు స్ఫూర్తి.. నా నైతిక బలం, నా ధైర్యం ఆమే. ఆమె ప్రోత్సాహమే నాకు స్ఫూర్తిదాయకం. ఓర్పు, నేర్పుతో ఏదైనా సాధించవచ్చునన్నది నా శ్రీమతి సంకల్పం. ఆమె ప్రోత్సాహం వల్లే రాజకీయాల్లో ముందుకుసాగుతున్నాం.. తక్కువ మాట్లాడటం, ఎక్కువ పనిచేయడం నా నైజం. అపద్దాలు చెప్పడం, అనవసరంగా మాట్లాడటం నాకు చేతకాదు.. ఉన్నది ఉన్నట్లు నిక్కచ్చిగా ఉండటమే నాకిష్టం.

● నేడు రాజకీయాలు కలుషితమయ్యాయని నేను అనుకోను.. ఎందుకంటే సామాజిక స్పృహ ఉన్న నాలాంటి వారు రాజకీయాలు భ్రష్టుపట్టాయని అనుకుని దూరమైతే ఈ వ్యవస్థ అంతా పూర్తిగా పాడైపోతుంది. దీనిని ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. నేనైతే ఈ వ్యవస్థ పాడైందని అనుకోను. ఈ వ్యవస్థలో ఉండి దీనిని గాడిన పెట్టడానికి గురుతర బాధ్యతగా తీసుకుంటా. ఇందులోనే ఉంటూ ఈ వ్యవస్థను బాగు పరచడానికి ప్రయత్నిస్తా.

● మా తండ్రి పాలకొండ్రాయుడిని ఎందరో ఇష్టపడతారు.. మా నాన్న నైజం ఎందరికో నచ్చుతుంది. ఆయనను అందరూ అభిమానిస్తారు. అనేక మంది నేతలు మా తండ్రిని ఆదర్శంగా తీసుకుంటారు. మా తండ్రిని అందరూ ఆదర్శంగా తీసుకుంటే.. మా తండ్రి బండారు రత్నసభాపతిని ఇష్టపడతారు. ఆయన అసెంబ్లీలో వ్యవహరించిన శైలి, అసెంబ్లీ లైబ్రరీలో బండారు రత్నసభాపతి పుస్తకాలను, ఆయన అసెంబ్లీలో ప్రసంగించిన పాఠవాలను, ఆయన గొప్పతనాన్ని చదివి తెలుసుకుని నాకు అనేకసార్లు చెప్పేవారు. నేను కూడా రత్నసభాపతిని ఎంతో గౌరవిస్తా.. ఆదర్శంగా తీసుకుంటా.. నేను ఈ సందర్భంగా ఒక మాట చెప్పదలుచుకున్నా... కుటుంబ వారసత్వ రాజకీయాలకు నేను దూరం. నేను నేనుగా ఉంటా.. నా సొంతత అజెండాలో నడుస్తా.. అందరికీ మేలు చేసి ఓ మంచి సేవకుడినైతా.... రాజకీయాలు పెత్తనం చేయడానికి కాదు.. సమాజ సేవ చేయడానికి.

● అన్ని రంగాల్లో వెనకబడ్డ రాజంపేటను అన్ని నియోజకవర్గాల కంటే ముందుకు తీసుకెళతా... తాను ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుపొందితే రాజంపేటను జిల్లా కేంద్రం చేయడానికి వెంటనే అసెంబ్లీలో నా గళం విప్పి మా అధినేత చంద్రబాబునాయుడునే ఒప్పించి తీరుతా.. జిల్లా సాధించి తీరుతా.. అన్నమయ్య ప్రాజెక్టును పునర్ నిర్మించి ఆయకట్టు ప్రాంతీయులతో పాటు ఆనాదిగా చెయ్యేరు నదీ పరివాహకకు దిగువ ప్రాంతాలకు కూడా నీరందించేటట్లు చేసి ఎగువ, దిగువ ప్రాంత రైతులను ఆదుకుంటా. మూడు పంటలు పండిస్తా.. ఆల్విన్ స్థానంలో కొత్త పరిశ్రమలు తీసుకొస్తా.. పార్లమెంటు కేంద్రమైన రాజంపేటలో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపిస్తా... ఒంటిమిట్ట కోదండరామాలయాన్ని తిరుమల రీతిలో అభివృద్ధి చేస్తా.. ఒకనాడు జిల్లా కేంద్రంగా వెలుగొందిన సిద్దవటం పూర్వవైభవానికి కృషి చేస్తా. వెనుకబడ్డ సుండుపల్లి, వీరబల్లి మండలాల అభివృద్ధికి పాటుపడతా.. రాజంపేట పట్టణాన్ని పెద్ద పట్టణాల రీతిలో అభివృద్ధి చేసి తీరుతా.. చెప్పింది చేస్తా... ప్రజాసేవకు అంకితమవుతా..

మురిసిపోయిన సుగవాసి

రాజంపేట, ఏప్రిల్ 21 : ఏదైనా మనకిష్టమైనది కనపడ్డప్పుడు అమితంగా మురిసిపోతాం... అదేవిధంగా రాజంపేటలో ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు ఇదే అనుభవం ఎదురైంది. ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఎన్నాళ్ల నుంచో కలలుగంటున్నాడు. ఒకసారి ఎమ్మెల్యే కావాలని పోటీ చేసి ఓటమి చెందాడు.. ఈసారి ఎలాగైనా గెలవాలని గట్టి పట్టుదలతో ఉన్నాడు. సుమారు 25 రోజులుగా క్షణం తీరిక లేకుండా ప్రచారం చేస్తున్నాడు.. ఇందులో భాగంగా రాత్రివేళ రాజంపేట పట్టణంలో ప్రచారం చేస్తుండగా టీడీపీ అభిమానులు వారి ఇంటికి ఆయనను ఆహ్వానించారు. వారి ఆహ్వానాన్ని కాదనలేక వెళ్లారు. ఇంతలో ఆ కుటుంబీకులు ఆయనను సన్మానించి మీరు ఖచ్చితంగా గెలుస్తారు... అని పేర్కొంటూ ప్లేటులో డ్రై ఫ్రూట్స్‌ను అందించారు.. దానిని అలా చూశాడో లేదో టక్కున మురిసిపోయాడు.. ఆ ప్లేటులో డ్రై ఫ్రూట్స్‌తో 'ఎమ్మెల్యే' అని రాసి ఉండటంతో సాధ్యమైనంత వరకు ముభావంగా ఉండే సుగవాసి ముసిముసి నవ్వులు నవ్వుకుని ఆనందంలో మునిగిపోయారు. ఆయన ముసిముసి నవ్వులు చూసి అందరూ కడుపుబ్బా నవ్వుకున్నారు.



డ్రై ఫ్రూట్స్‌తో ఎమ్మెల్యే అని రాసిన దానిని చూసి ముసిముసిగా నవ్వుకుంటున్న సుగవాసి

రత్నసభాపతి ఆదర్శాలను పుణికి పుచ్చుకుని..



తెలుగుతనం ఉట్టిపడే రీతిలో నాడు బండారు రత్నసభాపతి, నేడు సుగవాసి బాలసుబ్రమణ్యం

● ప్రచారంలో దూసుకుపోతున్న సుగవాసి బాలసుబ్రమణ్యం
● తండ్రి పాలకొండ్రాయుడుతో సహా అన్నదమ్ములందరూ ముమ్మరంగా ప్రచారం
● అనూహ్యంగా ప్రధాన నేతలంతా ఇంటింటా ప్రచారానికి శ్రీకారం
● కదలివచ్చిన ముస్లిం మైనారిటీలు, అన్ని వర్గాల ప్రజలు

రాజంపేట, ఏప్రిల్ 21 : నిగర్వి, మృదుస్వభావి, సహజత్వాన్ని ఎంతో ఇష్టపడతారు టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం. కనీసం ఆయనకు ఒక హెల్పర్ కూడా ఉండడు. 54 సంవత్సరాల వయస్సున్న ఆయన కనీసం తెల్లపడ్డ మీసాలకు, తలవెంట్రుకలకు కూడా రంగు వేయడు. తెలుగుతనం ఉట్టిపడే రీతిలో తెల్ల అడ్డపంచె, తెల్లచొక్కా వేసుకుని తెల్ల వెంట్రుకలతో ఆరడుగుల ఆజానుబాహుడిగా ఎంతో హుందాతనం కలిగిన ప్రజాప్రతినిధిగా కనిపిస్తారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తరువాత ఆయన వచ్చిన వెంటనే ఈ ప్రాంతీయులు అనేక దశాబ్దాలుగా ఇష్టపడే దివంగత సోషలిస్ట్ రాష్ట్ర నేత, మాజీ మంత్రి, రాజంపేట మాజీ ఎమ్మెల్యే బండారు రత్నసభాపతిని నెమరు వేసుకుని మరో రత్నసభాపతి వచ్చాడని టక్కున చెబుతున్నారు. ప్రజలు మీరు మాకు రెండో రత్నసభాపతి అన్నప్పుడు ఆయన మురిసిపోయాడు. సభాపతి అంటే ఉమ్మడి రాష్ట్రంలోని తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారుండరని, ఆయనంటే మా తండ్రి పాలకొండ్రాయుడుకి ఎంతో ఇష్టమని, గౌరవమని అన్నారు. లైబ్రరీకి వెళ్లి రత్నసభాపతి రాసిన పుస్తకాలను, రాతలను ఆయన గొప్పతనాలను తాను చదివేవాడినన్నారు. తాను రాజంపేటకు ఎమ్మెల్యే అభ్యర్థిగా రావడం, బండారు రత్నసభాపతి లాంటి మహామహునితో నన్ను పోల్చడం నాకు చాలా ఆనందంగా ఉందని, అలాంటి ఆదర్శ రాజకీయాలను సాగించడమే తన జీవిత ధ్యేయమని, తమ కుటుంబీకులందరికీ సభాపతి అంటే ఎంతో గౌరవమని పేర్కొనడం ఆయన ఔన్నత్యాన్ని తెలియజేస్తుంది.

తండ్రీ తనయులందరూ..

సుగవాసి బాలసుబ్రమణ్యం కుటుంబం చాలా పెద్దది. ప్రస్తుతం ఆయనకు ఎమ్మెల్యే టికెట్టు లభించిన వెంటనే వారి కుటుంబ సభ్యులందరూ రాజంపేటలో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వయస్సు పైబడినా, ఆరోగ్యం సహకరించకపోయినా తన బిడ్డ బాలసుబ్రమణ్యం గెలుపు కోసం నేను సైతం అంటూ ఆయన తండ్రి, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సుండుపల్లి, వీరబల్లి ప్రాంతాల్లో తనకు వీలున్నంత మేరకు పర్యటిస్తూ పాత పరిచయాలతో అక్కడికి వెళ్లి తన కుమారుడిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు. రాజంపేట ఎంపీగా, ఎమ్మెల్యేగా గెలుపొంది సుదీర్ఘంగా 40 సంవత్సరాలు రాజంపేట పార్లమెంటులో ప్రత్యేక రాజకీయాలను నిర్వహించిన పాలకొండ్రాయుడు ఆరోగ్యం సహకరించకపోయినా ప్రచారంలోకి దిగడం బాలసుబ్రమణ్యంకు బాగా కలిసివస్తోంది. సుగవాసి పాలకొండ్రాయుడు మూడుమార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలుపొంది అనేకసార్లు పోటీ చేసి తన వర్గీయులను కాపాడటం కోసం ఎంతకైనా తెగించి ముక్కుసూటి రాజకీయాలు నడుపుతాడన్నది జగమెరిగిన సత్యం. ఆయన బాటలోనే బాలసుబ్రమణ్యం ముందుకు సాగుతున్నారు. అదేవిధంగా తన అన్న గెలుపు కోసం తమ్ముడు సుగవాసి ప్రసాద్‌బాబు ఇప్పటికే రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని ఆరు మండలాల్లో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఎంతో ఓపికగా ఆయన ప్రచారం సాగుతోంది. మరో తమ్ముడు జానకీరామ్ ఇప్పటికే సిద్దవటం, వీరబల్లి మండలాల్లో ఇంటింటా ప్రచారాన్ని చేస్తున్నారు. ఈ విధంగా వీరి బంధువులంతా ప్రచారంలో పాల్గొనడంతో ప్రచారం ఊపందుకుంది.

ప్రధాన నేతలంతా

ఒక్కసారిగా సుగవాసికి మద్దతు

ప్రధానంగా చెప్పుకోవాలంటే వైసీపీలోని సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి వర్గమంతా సుగవాసి బాలసుబ్రమణ్యంకు జైకొట్టి ఆయన గెలుపునకు నడుం కట్టింది. నియోజకవర్గ టీడీపీ నాయకుడు పోలి సుబ్బారెడ్డి, బీజేపీ పార్లమెంటు అధ్యక్షుడు సాయిలోకేశ్, టీడీపీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు, జనసేనలో టికెట్టు ఆశించిన యల్లటూరు శ్రీనివాసరాజు, అతికారి కృష్ణ, అతికారి దినేష్, మలిశెట్టి వెంకటరమణ, ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకుడు బాలిశెట్టి హరిప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, దుర్గా ట్రాక్టర్స్ అధినేత దుర్గాప్రసాద్, ప్రధాన నాయకులంతా సుగవాసి గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారు. ఇక రాజంపేట మైనారిటీ నాయకుడు రాష్ట్ర రోడ్డురవాణా కార్పొరేషన్ డైరెక్టర్ గుల్జార్‌బాషా, అబూబకర్, పీరుసాబ్, షామీర్‌బాషా లాంటి ముఖ్య నేతలంతా ఆరు మండలాల్లో పర్యటిస్తూ తమ ముస్లిం మైనారిటీలతో కలిసి సుగవాసి గెలుపుకు ప్రచారం చేస్తున్నారు. ఇక ప్రధానంగా బీసీ నాయకులైన డాక్టర్ చెన్నూరు సుధాకర్, మల్లెల సుబ్బరాయుడు, ఒంటిమిట్ట మండలాధ్యక్షుడు లక్ష్మీనరసయ్య, ఒంటిమిట్టకు చెందిన మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య తదితరులు ప్రచారానికి దిగడం మైనారిటీ వర్గాల్లో పెద్ద ఊపునిస్తోంది.

ప్రధాన సామాజిక వర్గమంతా సుగవాసి వైపు

నియోజకవర్గంలో ప్రధాన సామాజిక వర్గాలైన తెలుగుదేశం ఆయువుపట్టుగా పేరొందిన కమ్మ సామాజిక వర్గానికి సంబంధించిన నేతలంతా టీడీపీ వైపు మద్దతు పలుకుతున్నారు. ఇక బలిజ సామాజిక వర్గమంతా తమ వర్గ నేత అయిన సుగవాసి గెలుపు కోసం సుడిగాలి పర్యటన చేస్తున్నారు. రాజంపేటలో బలీయమైన శక్తిగా ఉన్న క్షత్రియ సామాజికవర్గానికి సంబంధించిన మాజీ మండలాధ్యక్షుడు కొండూరు రామరాజు కుమారుడు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొండూరు శరత్‌కుమార్‌రాజు, జనసేన పార్టీ నాయకుడు శ్రీనివాసరాజు తదితరులు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలో సీనియర్ ప్రజాప్రతినిధి, ఆర్టీసీ మాజీ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు, నందలూరు మాజీ మండలాధ్యక్షులు పల్లె సుబ్రమణ్యం తదితరులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ విధంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సుగవాసి గాలి సుడిగాలిలా వీస్తోంది. ఇది ఎన్నికల రోజు నాటికి రెట్టింపు దిశగా సాగి సుగవాసి బాలసుబ్రమణ్యం గెలుపునకు ఢోకా లేకుండా చేయనుంది.



సిద్దవటంలో సుగవాసి బాలసుబ్రమణ్యంకు స్వాగతం పలుకుతున్న అతికారి కృష్ణ, పసుపులేటి పవన్ తదితరులు



బీజేపీ పార్లమెంటు అధ్యక్షుడు సాయిలోకేశ్, జనసేన నేత శ్రీనివాసరాజు, నియోజకవర్గ టీడీపీ నేత పోలి సుబ్బారెడ్డిలతో కలిసి సుగవాసి ప్రచారం



సుగవాసికి మద్దతు పలికి ప్రచారం నిర్వహిస్తున్న రాజంపేట ముస్లిం నేతలు



కావుటూరి చారిటబుల్ ట్రస్ట్ అధినేత కావుటూరి సుబ్రమణ్యం నాయుడు (మణి) మద్దతు పొందిన బాలసుబ్రమణ్యం



ఆరోగ్యం సహకరించకపోయినా తన కుమారుడి కోసం ప్రచారానికి దిగిన మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు



రాజంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నేత సుగవాసి ప్రసాద్ బాబు



తన అన్న గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేస్తున్న సుగవాసి జానకీరామ్



తన అన్న గెలుపు కోసం రాత్రింబవళ్లు ప్రచారానికి దిగిన సుగవాసి ప్రసాద్‌బాబు

ఆర్యవైశ్యుల ఆదరాభిమానాలను ఎన్నటికీ మర్చిపోలేం

● ఆత్మీయ సమావేశంలో సుగవాసి ప్రసాద్‌బాబు



ఆర్యవైశ్యుల సమావేశంలో ప్రసంగిస్తున్న సుగవాసి ప్రసాద్‌బాబు, నియోజకవర్గ నేత పోలి సుబ్బారెడ్డి

రాజంపేట, ఏప్రిల్ 21 : ఆర్యవైశ్యులు ఆత్మీయ ఆత్మాభిమానాలు ఎప్పటికీ మర్చిపోలేమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు తెలిపారు. ఆదివారం రాత్రి ఆర్యవైశ్యులు నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి సుగవాసి ప్రసాద్‌బాబుతో పాటు నియోజకవర్గ టీడీపీ నేత పోలి సుబ్బారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేశ్‌నాయుడు, జనసేన నాయకుడు శ్రీనివాసరాజు, రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్యనాయుడు, ఆర్యవైశ్య సంఘ నాయకులు ప్రకాశ్‌రావు, తల్లంశెట్టి రమేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఆది నుంచి తెలుగుదేశం పార్టీకి అభిమానులని, అన్నారు. రాజంపేటలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుగవాసి బాలసుబ్రమణ్యం సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, అదే విధంగా బీజేపీ తరపున పోటీ చేస్తున్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలన్నారు.

రాజంపేటలో సుగవాసి ఇంటింటి ప్రచారం

రాజంపేట పట్టణం కొలిమి వీధిలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు ఆదివారం రాత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తమ సోదరుడు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం కూటమి అధికారంలోకి రానుందని, నాల్గవ సారి ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. తమ సోదరుడు సుగవాసి బాలసుబ్రమణ్యంను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తారన్నారు.

పతుల కోసం సతులు.. అన్నల కోసం తమ్ముళ్ల ప్రచారం



రాయచోటిలో ప్రచారం చేస్తున్న మండిపల్లి సతీమణి హరితమ్మ

సుండుపల్లెలో ప్రచారం చేస్తున్న సుగవాసి ప్రసాద్‌బాబు



రాయచోటిటౌన్, ఏప్రిల్21: పతుల విజయం కోసం సతులు, అన్నల గెలుపు కోసం తమ్ముళ్ల ప్రచారం చేస్తున్నారు రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సతీమణి హరితమ్మ కొన్ని రోజులుగా విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటున్నారు చిన్నమండెం మండలంలో ప్రచారం ముగించుకొని, ఆదివారం రాయచోటి పట్టణంలోని 5వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తన భర్త రాంప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అన్న గెలుపు కోసం తమ్ముడు మండిపల్లి లక్ష్మిప్రసాద్‌రెడ్డి గాలివీడు మండలంలో పదిరోజులుగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాడు. ప్రతి గ్రామంలో, ప్రతి పల్లెలో ఇంటింటికి వెళ్లి తన అన్నకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మరో సోదరుడు మండిపల్లి రాహుల్‌రెడ్డి రాయచోటి పట్టణంలో విస్తృత ప్రచారం చేస్తున్నాడు. మరోవైపు రాజంపేట పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం సోదరుడు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు తన అన్న గెలుపు కోసంవారం రోజులుగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నాడు. ప్రసాద్‌బాబు తన అనుచర వర్గంతో కలిసి సుండుపల్లె, వీరబల్లి, సిద్దవటం, రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట తదితర ప్రాంతాల్లో తిరుగుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తన సోదరుడు సుబ్రమణ్యంను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. గ్రామ, మండల స్థాయి నాయకులతో కలుస్తూ రాబోయే ఎన్నికల్లో వారి మద్దతును కూడగడుతూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. మరోవైపు సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలలిత రాయచోటి పట్టణంలోని వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇలా ఎవరి స్థాయిలో వారు గ్రామ, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి నేతలతో కలుస్తూ కార్యకర్తలతో మాట్లాడుతూ మద్దతును కూడగడుతూ రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం ఆరాట పడుతున్నారు.

కోదండ రాముడి కల్యాణోత్సవం సందర్భంగా
భారీ వాహనాల దారి మళ్లింపు

ఒంటిమిట్ట, ఏప్రిల్ 21 : కోదండరామస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10.30గంటల వరకు భారీ వాహనాలను దారి మళ్లించారు. కోదండరామస్వామి దేవాలయం నుంచి కళ్యాణ వేదిక వద్దకు ఊరేగింపు సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా 716-జాతీయ రహదారి మీదుగా వచ్చే భారీ వాహనాలను రాజంపేట రాయచోటి మీదుగా కడప కు చేరుకునేలా మళ్లించారు.. కడప నుంచి వెళ్లే వాహనాలను రాయచోటి మార్గాన దారి మళ్లించారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు ఈ విధానం అనుసరిస్తారు. రాజంపేట వైపు నుంచి వచ్చు ద్విచక్ర వాహనాలు, ఆర్టీసీ బస్సులు, ఒంటిమిట్ట మండల సాలాబాదు క్రాస్ వద్ద, సిద్దవటం మండలం ఉప్పరపల్లి సాయిబాబా గుడి వద్ద మధ్యాహ్నం 12గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు దారి మళ్లిస్తారు. రాజంపేట వైపు నుంచి వచ్చేవారి సౌకర్యార్థం సాలాబాదు క్రాస్ వద్ద 5 పార్కింగ్ స్థలాలు, కడప వైపునుంచి వచ్చే వారి సౌకర్యార్థం సిద్దవటం మండలం మాధవరం వద్ద 10 పార్కింగ్ స్థలాలు, ఏర్పాటు చేశారు.

'కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం'



రాచపల్లెలో ప్రచారం చేస్తున్న చమర్తి జగన్‌మోహన్ రాజు

నందలూరు, ఏప్రిల్21 : సమష్టి కృషితో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని రాజం పేట పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు పిలుపునిచ్చారు. మండలంలోని టి.వి.రాచపల్లెలో ఆదివారం ఆయన టీడీపీ నాయకులు, గ్రామస్తులతో సమావేశమై రాబోయే ఎన్నికలపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసేలా ప్రజలను చైతన్య పరచాలన్నారు. రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు నాయుడు కూడా ముఖ్యమంత్రి కావడం తథ్యమని జోస్యం చెప్పారు. డాక్టర్ బాలరాజు, టి.వి.పురం మాజీ సర్పంచ్‌లు గోపాల్‌రాజు, జయసుధ, విశ్రాంత ఉపాధ్యాయులు సంగరాజు జయచంద్రరాజు, రాజా, కొండూరు రామరాజు, గాదిరాజు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏతోనే రాష్ట్ర అభివృద్ధి



కార్యకర్తలతో మాట్లాడుతున్న సాయి లోకేష్

పుల్లంపేట, ఏప్రిల్21 : ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ మండల పరిధిలోని పుత్తనవారిపల్లెలో ఆదివారం బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, జనసేన అసెంబ్లీ అభ్యర్థి అరవ శ్రీధర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా బీజేపీ పార్లమెంటరీ ఎన్నికల ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీని సాగనంపేందుకు ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్నప్పుడే అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. గత ఐదేళ్లలో ఈ రాష్ట్రం బీహార్ కన్నా వెనుకబడిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో చంద్రబాబును గెలిపించి కేంద్రంలో నరేంద్రమోదీని మూడవ సారి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెంగల్‌రాజు, బీజేపీ కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు కంభాల శ్రీనివాసులు, మండలపార్టీ అధ్యక్షులు రామకృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, తోట శ్రీనివాసులు, పురుషోత్తం, సుబ్రమణ్యం తదితరులు పఆల్గొన్నారు.

రాజంపేట టౌన్ : రాజంపేటలో బీజేపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కమలం గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని, టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు సాయిలోకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లి: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయిలోకేశ్ అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక మండల కేంద్రంలో కూటమి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నరేంద్రమోడీ యువత కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తే వాటిని సక్రమంగా యువతకు చేరవేయడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఐదేళ్ల పాలనలో ఎక్కడ పరిశ్రమలు చేపట్టిన దాఖలాలు లేవు అన్నారు. అభివృద్ధి ఏ మాత్రం కనిపించలేదన్నారు. వీరబల్లిలో సాగు, తాగునీటి సమస్య అధికంగా ఉందన్నారు. కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యే సుగవాసి బాల సుబ్రమణ్యంను ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలను ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటే బడుగు, బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం టీడీపీ మండల సీనియర్ నాయకులు శ్రీధర్‌రెడ్డి స్వగృహానికి వెళ్లి తమకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కల్లూరి రాంమోహన్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నరేంద్ర, జనసేన నాయకులు జయరాం, సాంబయ్య, పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవానికి భారీ బందోబస్తు

ఒంటిమిట్ట, ఏప్రిల్ 21 : ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణోత్సవానికి జిల్లా పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. కల్యాణ వేదిక ప్రాంతంలో సుమారు 780 మంది పోలీసు సిబ్బందిని నియమించి నట్లు సీఐ పురుషోత్తమరాజు తెలిపారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు బందో బస్తును పర్యవేక్షిస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటారన్నారు.

నేడు రాయచోటిలో నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి

రాయచోటిటౌన్, ఏప్రిల్21: మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి నల్లారి కిర ణ్‌కుమార్‌రెడ్డి సోమవారం రాయచోటిలో అందుబాటులో ఉంటారని కూటమి పార్టీల నేతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని మదనపల్లె రోడ్డులో గల అజయ్ రెసిడెన్షియల్ పైన సోమవారం సాయంత్రం 4 గంటల నుండి అందరికీ అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యకర్త లు, అభిమానులు నేరుగా కలిసేందుకు అవకాశం ఉంటుందన్నారు.

ప్రశాంతంగా ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష

సంబేపల్లె, ఏప్రిల్ 21: సంబేపల్లె ఆదర్శ పాఠశాలలో ఆదివారం ఆరవ తరగతిలో ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్ తెలిపారు. ఆరవ తరగతిలో ప్రవేశాలకు 109 మంది దరఖాస్తు చేసుకోగా 87 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. చీఫ్ సూపరిండెంట్‌గా దిలీప్‌కుమార్, డిపార్టుమెంటల్ అధికారిగా ఎంఈవో-2 శ్రీనివాసులు వ్యవ హరించారన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు తెలిపారు.

చిన్నమండెం: మండల కేంద్రంలోని స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నూతనంగా 6వ తరగతికి చదవేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల మధ్య ప్రదేశాలకు పోటీ పరీక్ష నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ రమేశ్ తెలిపారు. 231 మంది దరఖాస్తు చేసుకుకొనగా అందులో 225 మంది హాజరయ్యారని, ఈ ఫలితాలను ఈ నెల 27 తేదీ ప్రకటిస్తున్నట్లు ఉత్తీర్ణత ఆధారంగా మెరిట్స్ వారీగా ఫలితాలు ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

ఎన్డీఏ అభ్యర్థుల విజయానికి ఐక్యంగా కృషి



రాచపల్లిలో ఇంటింటి ప్రచారంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు

గాలివీడు, ఏప్రిల్21: రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి విజయానికి ఐక్యంగా కృషి చేస్తామని గాలివీడు జనసేన మండల అధ్యక్షులు షేక్. బాబ్జి తెలిపారు. ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా షేక్. బాబ్జి, కసరపు ప్రదీప్‌రాయల్, కల్లూరు బాదుల్లా, ఓబుల్‌శెట్టి సంజీవ, బుడ్డా నాగభూషణంలను సమన్వయ కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారన్నారు. అనంతరం ఆరు మాట్లాడుతూ టీడీపీ, బీజేపీ నాయకులు, పార్టీ శ్రేణులతో సమన్వయంగా కలిసి కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు.

రామాపురం: రామాపురం మండలం రాచపల్లి గ్రామంలో ఆ గ్రామ టీడీపీ నాయకులు, జనసేన, బీజేపీ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రాంప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్యేగా చూడాలని ధ్యేయంగా పసుపు సైన్యం రాచపల్లి గ్రామంలోని ప్రతిపల్లె ప్రతి ఇళ్లు తిరుగుతూ ఓటర్స్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాచపల్లి గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

రాయచోటి, ఏప్రిల్ 21: స్థానిక బొల్లికుంట్ల అల్తాఫ్ కల్యాణ మండపం వద్ద ఆదివారం సాయంత్రం పోలీసుకు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని, ఇద్దరిని అరెస్టు చేశారు. ఎస్ఐ భక్తవత్సలం కథనం మేరకు.. వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చిన్నర్సుపల్లె ఎర్రిపోగుల శ్రీను, దేవగుడిపల్లె మల్లికార్జున అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడ్డారు. వారి నుంచి 25 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్టు చేసినట్లు వివరించారు.

రాపూరు ఘాట్‌లో హార్వెస్టర్ బోల్తా



బోల్తాపడిన హార్వెస్టర్

చిట్వేలి, ఏప్రిల్ 21 : రాపూరు-చిట్వేలి ఘాట్ రోడ్డులో హార్వెస్టర్ బోల్తా పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆదివారం సాయంత్రం చిట్వేలి నుంచి రాపూరు వెళుతున్న వరికోత మిషన్ బోల్తాపడటంతో అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎస్ఈబీ అధికారుల విస్తృత దాడులు

● భారీగా కల్తీకల్లు స్వాధీనం.. ఐదుగురు అరెస్టు



నిందితుడి అరెస్టు చూపుతున్న ఎస్ఈబీ పోలీసులు

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 21: మదనపల్లె పట్టణ శివా రుల్లోని టీకేపల్లె లక్ష్మీనగర్‌లో కల్తీ కల్లు విక్రయిస్తున్న వ్యక్తి ని ఎస్ఈబీ అధికారులు పట్టుకుని అతని వద్ద నుంచి 245 లీటర్ల కల్తీకల్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఈబీ సీఐ రమేశ్‌రెడ్డి వివరాల మేరకు.. శనివారం సాయంత్రం టీకేపల్లె లక్ష్మీనగర్ నివాసి ఎస్.రెడ్డి ఆంజినేయులు(33) కల్తీ కల్లు విక్రయిస్తుండగా అరెస్టు చేసి అతని వద్ద 245 లీటర్ల కల్తీకల్లు స్వాధీనం చేసుకున్నారు. ఇతనికి కల్లు సరఫరా చేసిన చిత్తూరుకు చెందిన జి.పాపయ్యశెట్టిపై కేసు నమోదు చేశారు. అలాగే మదనపల్లె మండలం చిప్పిలి గ్రామంలో కె.నజీర్(40) 24 టెట్రాప్యాకెట్ల కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా అరెస్టు చేశారు. దీంతో పాటు డీటీఎఫ్ ఎస్ఐ హేమకుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలోని ఓ ప్రైవేటుస్కూల్ వెనుక ప్రాంతం లో బెల్టుషాపు నిర్వహిస్తూ ఆంధ్ర మద్యం విక్రయిస్తున్న పి.గిరీష్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 22 బాటిళ్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు

నల్లారి, సుగవాసిని గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న కూటమి నాయకులు

నందలూరు, ఏప్రిల్ 21 : కమలం గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యలటూరు శ్రీనివాసరాజు ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని అరవపల్లె, బస్టాండు కూడలి, గొల్లపల్లె, నీలిపల్లెలలో భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాజంపేట పార్లమెంటు నాయకుడు సాయిలోకేష్, మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు యల్లటూరు శివరామరాజు, జెడ్పీ కో-ఆప్షన్ మాజీ సభ్యుడు షబ్బీర్ అహమ్మద్, మాజీ నాగిరెడ్డిపల్లె సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, అగ్రికల్చరల్ మార్కెట్ మాజీ చైర్మన్ ఎద్దల సాగర్, మాజీ ఎంపీపీ పల్లె సుబ్రమణ్యం, మైనారిటీ నాయకులు సయ్యద్ అమీర్, జంగంశెట్టి సుబ్రమణ్యం, మురళీ, ఆదినారాయణ, గురివిగారి వాసు, ప్రశాంత్, తిప్పాయపల్లె తదితరులు పాల్గొన్నారు.

'కూటమి గెలుపుతోనే మహిళా సంక్షేమం'



సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరిస్తున్న ముక్కా శిరీష తదితరులు

చిట్వేలి, ఏప్రిల్ 21 : మండల పరిధిలోని నేతివారిపల్లె పం చాయతీలో ముక్కా రూపా నందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి, సతీమణి శిరీష ఎన్‌డీఏ కూటమి పార్టీ లు అమలు చేయనున్న సంక్షే మ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. నెలకు నాలుగు వేలు చొప్పున పెన్షన్లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండాల యాదవ్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మెరగాని బాబు యాదవ్, గుత్తి నర సింహ, అనిత దీప్తి, నాగయ్య యాదవ్, శేషాద్రి, చంద్రశేఖర్, సుబ్రమణ్యం యాదవ్, మాజీ సర్పంచ్ శంకరయ్య యాదవ్, శివశంకర్, లారీ సుబ్బరాయుడు, బాలు రామాం జనేయులు, కాకర్ల నాగార్జున, బాలు రెడ్డయ్య, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణయ్య యాదవ్, చెంగల్‌రాయుడు యాదవ్, కమతం నాగరాజు, లాయర్ బాలాజీ, మాదాసు నరసింహ, ప్రతాప్‌రెడ్డి, పవన్, లింగం శేఖర్, కదిరి శివ, లింగం ప్రసాద్, యారాశి రమేష్, శివయ్య, మల్లంపల్లె రాజా, ఆనంద్‌ప్రసాద్, ఓబిలి గంగయ్య, రాచకొండ్ల నాగయ్య, అమర్, రామిశెట్టి నరసింహులు, ధనుంజయ, శంకరయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోవిందంపల్లెలో అరవ శ్రీధర్‌కు అపూర్వ స్వాగతం



పూలవర్షం కురిపిస్తున్న గోవిందంపల్లె గ్రామస్తులు

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 21 : మండలంలోని గోవిందంపల్లెలో జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి తనయుడు ము క్కా సాయి వికాస్‌రెడ్డి దంపతులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూల హారతి పడుతూ ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ నాయకులు నూకరాజు విజయ్‌కుమార్, నూకరాజు సు బ్బరాయుడు, మాజీ సర్పంచ్ దక్షి రాజు శివప్రసాద్, దక్షి రాజు సుబ్రమణ్యం, ఎ. ఈశ్వరరాజు, కంపరాజు ఆంజనేయరాజు, దక్షిరాజు సుబ్రమణ్యంరాజు, దక్షిరాజు వెంక ట్రాజు, ఉప్పలపాటు సుబ్బరాయుడు రాజు తదితరులు నాయకులను ఇంటింటికి తీసుకొని వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రాజు, సీనియర్ నాయకులు కల్లా చలపతి, చప్పిడి రమేష్‌బాబు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, మండల నాయకులు పున్నటి వాసుదేవ రెడ్డి, ఉమ్మల్‌రాజు సుబ్బరాజు, రాజారెడ్డి, టీడీపీ, జనసేన ,బీజేపీ పార్టీల వివిధ అను బంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మేడే ను జయప్రదం చేయండి: సీఐటీయూ



మాట్లాడుతూన్న సీఐటీయు నాయకులు

రైల్వేకోడూరు(రూరల్) ఏప్రిల్ 21: ప్రపంచ కార్మికుల దినోత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా సీఐటీయూ అధ్యక్షుడు సి.హెచ్. చంద్రశేఖర్ ఆదివారం పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కోడూరు పట్టణంలో 138వ మే డే కార్యక్రమాల్లో సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాలు, ఉద్యోగులు కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి మండలంలో ఎర్రజెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రెగ్యులర్ జిల్లా నాయకుడు సి.పుల్లయ్య అధ్యక్షత వహించారు ఏపీఎండీసీ పోరాట కమిటీ జేఏసీ కన్వీనర్ రేకులకుంట వెంకటేష్, సీఐటీయూ ఉపాధ్యక్షుడు లింగాల యానాదయ్య వీఆర్‌ఏ సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మీకర్, నాగరాజ్, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు కుమార్ రాజా, సీఐటీయూ మండల సహాయ కార్యదర్శి ఐకేపీ యూనియన్ నాయకులు ఎన్ ఆనంద్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పి.జాన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గోశాల నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ఆలయ ధర్మకర్త నరసింహకు చెక్కును అందజేస్తున్న గీతాంజలి రమణ

రాజంపేట, ఏప్రిల్ 21 : ట పట్టణంలోని భువనగిరి లక్ష్మీ నరసింహ దేవస్థానం గోశాల నిర్మాణానికి గీతాంజలి విద్యాసంస్థల అధినేత రూ.1,00,116లు విరాళాన్ని అందజేశారు. ఆలయ ధర్మకర్త కె.ఎస్. నరసింహకు చెక్కురూపేణా ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి గోశాలకు తన కుటుంబం తరపున విరాళం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

31 మందికి కంటి ఆపరేషన్లు



ఆపరేషన్లకు ఎంపిక చేస్తున్న వైద్యులు

రాయచోటిటౌన్, ఏప్రిల్ 21: మండల పరిధిలోని చెన్నముక్కపల్లె లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం 50 మందికి పరీక్షలు నిర్వహించి 31 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న 38 మందికి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో కంటి ఆసుపత్రి చైర్మన్ వైవీఆర్ స్వరూపగుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లయన్ చెన్నూరు అన్వర్‌బాషా, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి, కంటి వైద్యులు సురేశ్‌బాబు, భార్గవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం



ఊరేగుతున్న సీతారాములు

సిద్దవటం, ఏప్రిల్ 21 : మండలంలోని వెంకటాయపల్లె గ్రామంలో శనివారం రాత్రి తిరుపతి పట్టణానికి చెందిన అన్నమల వెంకటేష్ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన సీతారాములను కల్యాణ వేదికపై ఆసీనులను చేసి మంగళవాయిద్యాల నడుమ కల్యాణోత్సవం నిర్వహించారు అనంతరం సీతారాముల విగ్రహాలను రథంపై ఊరేగించారు.

ఇదీ మందు



అంటే... ఆయప్ప మొనగోడు కాడా!!

'అయితే ఆయప్ప మొనగోడు కాడా..' అనేసి డౌట్ కొట్టింది అక్కడున్నోల్లందరికీ. చెప్పిందంతా ఇన్నాక మీగ్గూడా అదే డౌట్ కొడితే తప్పు మీది, నాదీ కాదు. అసలు కతేందంటే.. ఆ మజ్జన మంత్రి పెద్దిరెడ్డి ఎకాఎకిన కుప్పం వొచ్చీరావటంతోనే మీటింగు పెట్టేసినాడు ఒరిద్దరు నాయకులు మాటలతో ఊదరగొట్టేసినాక, ఆయప్ప పైకిలేచి నిలబడినాడు. మైకు చేతిలోకి తీసుకోని కుడిఎడమల్లో కూకోనుండిన ఎమ్మెల్సీ భరత్‌ను, రెస్కో ఛైర్మన్ సెంథిల్‌ను తలకాయ ఈపక్కా ఆపక్కా తిప్పి చూసినాడు. గొంతు సవరించుకోని చంద్రబాబు పాలన ఎంత అసింకమో చెప్పినాడు. మాటల మజ్జలో మళ్లీ మంత్రిగారు ఒకపారి భరత్‌ను, సెంథిల్‌ను సూసి వోల్లిద్దరినీ దెగ్గిరికి పిల్సినాడు. సెంథిల్ బుజంమింద చెయ్యేసి ప్రేమగా నిమిరినాడు. 'ఇదిగోప్పా సెందిలా, బారమంతా నీమీదనే పెడ్తావుండా. మన భరత్‌ను నువ్వే గెలిపించుకోవల్లప్పా..' అనేసినాడు. ఆడితో ఊరుకుండ్లా. సెందిల్ సేతిని తీసి, భరత్ సేతిలో పెట్టి 'ఈల్లిద్దురూ ఫ్రెండ్స్. నాకు తెలుసు, మన భరత్ సెంద్రబాబుమింద గెలస్తావుండాడు.' అని ఆయప్పకు ఆయప్పే ధైర్నం చెప్పేసుకున్నాడు. 'ఇదేందప్పా ఈ పెద్దాదయన..? సెందిల్ గెలిపించాల అని చెప్తాడు. అయితే భరతన్న మొనగోడు గాదా..' అనే డౌటు ఆ మీటింగులో ఉన్న శానామందికే వొచ్చింది కానీ, పెద్దిరెడ్డిని అడిగేటంతటోల్లు ఎవురుండారు జెప్పండి. కొసమెరుపేందంటే.. 'న్నో.. నాకు అరవయ్యో, డెబ్బయ్యో బూతులిచ్చిండారు. మీరు జెప్తావున్నట్టు మెజారిటీలు తెచ్చేకి లేదు. టీడీపీతో ఈక్వల్ చేసేకి మాత్రం జూస్తా' అనేసి ఇదే సెంథిల్ పెద్దిరెడ్డితో మూడ్నాలుగు రోజుల కిందట తెగేసి చెప్పేసినాడని అంతా అనుకుంటా ఉండారు.

- కుప్పం

మీ ఓటు సీఎంకే!

కుప్పంలో టీడీపీ శ్రేణుల వినూత్న ప్రచారం



ఆయప్పకు ఓటేస్తే సీఎం అవుతాడు ...ఈయప్పకు ఓటేస్తే లాభమేమి అన్న చర్చ కుప్పం నియోజకవర్గంలో విస్తృతమౌతోంది. సీఎం అయ్యే ఆయప్పకు ఓటేస్తే మన ఊర్లు బాగుపడతాయి, మన చిన్నోళ్ళకు ఉద్యోగాలు, పనులు దొరుకుతాయి, ఓడిపోయే వ్యక్తికి ఓటు వేస్తే కదా అన్న వాదనలు కూడా బలంగా విన్పిస్తున్నాయి. కుప్పం నియోజకవర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబుకు లక్ష మెజారిటీ లక్ష్యంగా టీడీపీ శ్రేణులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఓటర్లు తమ ఓటుహక్కు నియోజకవర్గ అభివృద్ధికే కాకుండా, రాష్ట్ర అభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని వారు ఓటర్లుకు చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకతకు తోడు, టీడీపీకి జనసేన, బీజేపీ తోడవడంతో రాష్ట్రంలో తిరిగి టీడీపీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఖచ్చితంగా ఏర్పడుతుందని వారు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని వారు ఓటర్లుకు పదేపదే గుర్తు చేస్తున్నారు. చంద్రబాబుపై కుప్పం నియోజకవర్గంలో గత ఏడుసార్లు ఎవరూ గెలవలేకపోయారని, రానున్న ఎన్నికల్లో సైతం చంద్రబాబు విజయాన్ని ఏ శక్తి అడ్డుకోజాలదని వారు చెబుతున్నారు. మళ్ళీ మరోసారి సీఎం అయ్యే చంద్రబాబుకు ఓటు వేయాలని కోరుతున్నారు. వైసీపీ వాళ్లేమో కుప్పంలో భరత్‌ను గెలిపిస్తే మంత్రిని చేస్తానని జగన్ చెప్పిన మాటను ప్రచారం చేస్తున్నారు. అధికారంలోకి రాని పార్టీలో మంత్రి ఎట్లవతాడంటూ టీడీపీ వాళ్లు తిరగ్గొడుతున్నారు. పైగా కుప్పం నియోజకవర్గంపై జగన్‌కి అంత ప్రేమే ఉంటే భరత్ ఎమ్మెల్సీగా ఎన్నికైన వెంటనే మంత్రిని చేసి ఉండవచ్చు కదా అని ప్రశ్నలు సంధిస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని టీకొట్లు, రచ్చబండల మీద ఇవే మాటలు వినిపిస్తున్నాయి.

- రామకుప్పం

డిపాజిట్ దక్కడం అంటే...!

నోట్ దిస్ పాయింట్

'ఎన్నికల్లో మనోడికి డిపాజిట్ దక్కలేదు బాసూ' అనే మాట వింటూ ఉంటాం. ఇంతకీ డిపాజిట్ దక్కకపోవడం అంటే ఏమిటో తెలుసా? ఎన్నికల్లో పోటీ చేసేవారు 1951 ప్రజాప్రాతినిధ్యం చట్టం ప్రకారం కొంత డబ్బు డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల్లో అయితే జనరల్ కేటగిరి వాళ్లు రూ 10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులైతే రూ 5 వేలు డిపాజిట్ కింద చెల్లించాలి. ఎంపీ అభ్యర్థులైతే 25 వేలు, రిజర్వేషన్ స్థానాల్లో అయితే 12.5 వేలు చెల్లించాలి. నామినేషన్ వేసే సమయంలో ఈ సొమ్ము చెల్లించాల్సి వుంటుంది. ఓట్లు లెక్కింపు పూర్తి అయిన తర్వాత విజయం సాధించిన వారి వివరాలు ప్రకటిస్తారు. పోలైన ఓట్లల్లో ఆరింట ఒకవంతు అంటే 16.6 శాతం ఓట్లు సాధించిన వారికి కట్టిన డిపాజిట్ సొమ్ము వెనక్కి తిరిగి ఇచ్చేస్తారు. మిగిన వారికి ఇవ్వరు. అందుకే డిపాజిట్ కూడా దక్కలేదు అంటారు.

- చిత్తూరు కలెక్టరేట్

ఓం శక్తికి నమస్కరించి.. నామినేషన్ సమర్పించి..



● సెంటిమెంట్

పలమనేరులో ఎన్నికల బరిలో నిలిచే వార్డు సభ్యుడి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి వరకూ నామినేషన్ సందర్భంలో ఓ సెంటిమెంట్‌ను కచ్చితంగా అనుసరిస్తారు. పలమనేరు ఈశాన్యంలోని ఎద్దుల చెరువు దగ్గరున్న ఓం శక్తి ఆలయం వద్ద పూజ చేశాకే నామినేషను వేయడానికి బయలుదేరుతారు. నేరుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ సమర్పిస్తారు. ఈ ఎన్నికల్లో ఇప్పటికే వైసీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే వెంకటేగౌడ ఈ సంప్రదాయాన్ని పాటించారు. అలాగే, సోమవారం టీడీపీ అభ్యర్థి అమరనాథరెడ్డి నామినేషన్ వేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన కూడా ఆలయంలో పూజలు చేసి.. అక్కడ్నుంచి ఆర్వో కార్యాలయానికి వెళ్లి నామినేషన్ సమర్పించనున్నారు.

- పలమనేరు



పరిమితికి మించి తవ్వుకో.. ఇష్టమొచ్చిన రేటుకు అమ్ముకో.. ఎక్కడికైనా తరలించుకో.. ఇలా జిల్లాలో ఐదేళ్లుగా ఇసుక దోపిడీ సాగింది. అధికార పార్టీ అండతో నిబంధనలకు పాతరేసి నదులను బావుల్లా తవ్వేశారు. నీవా నదిలో రైతుల బావులు, బోర్లు, పైపులైన్లు పెరికేసి మరీ ఇసుక తవ్వేస్తున్నారు. పక్క రాష్ట్రాలకే ఎక్కువగా తరలిస్తున్నారు. స్థానికంగా అందుబాటులో తక్కువ. ఉన్నా అమితమైన రేటు. దీని ప్రభావం పేదల ఇళ్లపై పడింది. ఇసుక భారం వల్లే చాలాచోట్ల ప్రభుత్వ ఇళ్లు కట్టుకోలేక పేదలు ఇబ్బంది పడుతున్నారు.

టీడీపీ హయాంలో ఇసుక ఉచితం. రవాణా చార్జీలు మాత్రమే ఇళ్ల నిర్మాణదారులు భరించాలి. వైసీపీ వచ్చేసరికి పేదలకు ఇసుక భారం కావడంపై ప్రత్యేక కథనం. - చిత్తూరు రూరల్

తవ్వుకో.. అమ్ముకో

● ఐదేళ్లూ ఇసుక దోపిడీ

ట్రాక్టరు ఇసుక రూ.5 వేలపైనే

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేశారు. స్థానికుల అవసరానికి ట్రాక్టరు ఇసుక రవాణా చార్జీలతో కలిపి రూ.వెయ్యి నుంచి రూ.1500కు వచ్చేది.

● వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఉచిత విధానానికి మంగళం పాడారు. ఇపుడు ట్రాక్టరు ఇసుక రూ.5 వేలకు పైగా ఉంటోంది. నిరుపేదలు చిన్న గది నిర్మించుకోవాలన్నా ఇసుక కొనలేని పరిస్థితి.



నీవా నదిలో ఇసుక లేకుండా తోడేశారిలా..

శ్మశానాన్నీ వదల్లేదు



అనంతాపురం రీచ్.. నీవా నది ఒడ్డున స్థలాన్ని స్థానికులు శ్మశాన వాటికగా వాడుతున్నారు. ఈ శ్మశాన స్థలాన్నీ తవ్వేశారు. ఈ తవ్వకాల్లో అస్తిపంజరాలు, ఎముకలు బయట పడుతుండటంపై స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

యంత్రాలతో తవ్వేస్తూ..

టీడీపీ హయాంలో ఇసుక రీచుల్లోకి యంత్రాలకు అనుమతి లేదు. కూలీల ద్వారానే తవ్వుకోవాలి. తద్వారా ఒక్కో కూలీకి రోజుకు రూ.వెయ్యి వరకు కూలీ లభించేది. ఎవరైనా ట్రాక్టర్ల ద్వారానే ఇసుక తీసుకెళ్లాలి. టిప్పర్లకు అనుమతి లేదు. దీనివల్ల ఇసుకను అవసరానికి మించి అపరిమితంగా తవ్వి తరలించే వీలు ఉండేది కాదు.

- వైసీపీ ప్రభుత్వంలో ఆ పరిస్థితి మారిపోయింది. ఎక్స్‌కవేటర్లు, హిటాచీలతో బావుల్లా తవ్వేస్తున్నారు. ఇసుక రీచుల్లో ట్రాక్టర్ల కన్నా టిప్పర్లే ఎక్కువ కనిపిస్తున్నాయి.



రీచ్‌లో టిప్పర్లతో ఇసుక తరలింపు



బావిని తలపిస్తున్న అనంతాపురం రీచ్

నిబంధనలకు పాతర

సాధారణంగా ఇసుక రీచుల్లో రెండు నుంచి మూడు మీటర్ల మేరకే తవ్వుకునేందుకు అనుమతిస్తారు. అంతకుమించి తవ్వకూడదు.

- వైసీపీ ప్రభుత్వంలో మాత్రం రాష్ట్రంలో ఇసుక అమ్మకాలను కేటాయించిన సంస్థకు.. ఎంత లోతు వరకు తవ్వాలనే అంశంపై ఉత్తర్వుల్లో పేర్కొనలేదు. దీనిని అడ్డం పెట్టుకుని యంత్రాలతో ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. చిత్తూరు రూరల్ మండలం ముత్తుకూరు, అనంతాపురం రీచుల్లో 20 అడుగులకుపైనే ఇసుక తవ్వేశారు. దీనిపై చుట్టు పక్కల గ్రామస్తులు, రైతులు ఫిర్యాదులు చేసినా.. అధికార పార్టీ అండ ఉండటంతో అధికారులు పట్టించుకోలేదు.

జగనన్న ఇళ్లకు ఉచిత ఇసుకేదీ?

జగనన్న కాలనీల్లో ఇల్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుక అందించాలి. దీనికోసం అధికారులు ఇచ్చే పర్మిట్లు తీసుకుని వెళితే ఇసుక ఇవ్వడం లేదు. నిల్వ లేదంటూ పంపేస్తున్నారు. వైసీపీ నాయకులు మాత్రం నిత్యం వందలాది టిప్పర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. సకాలంలో ఇసుక దొరక్క లబ్ధిదారులు దళారులను ఆశ్రమిస్తున్నారు. ఎక్కువ డబ్బు చెల్లించి ఇసుక తెచ్చుకుంటున్నారు.

తమిళనాడులో నిషేధం

పర్యావరణ పరిరక్షణ.. భూగర్భ జలాలను కాపాడుకునేందుకు తమిళనాడులో ఇసుక తవ్వకాలపై నిషేధం విధించారు. కర్ణాటకలో ఇసుక లభ్యత తక్కువ. దీంతో ఆ రెండు రాష్ట్రాల్లో ఇసుకకు డిమాండు ఎక్కువ. దీనిని అధికార పార్టీ నేతలు సొమ్ము చేసుకుంటున్నారు. ఒక పెద్ద టిప్పర్ ఇసుక ధర తమిళనాడు, కర్ణాటకకు తీసుకెళ్తే రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు పలుకుతోంది. దీంతో స్థానిక ప్రాంతాల్లో ఇసుక అందించేందుకు వారు సుముఖత చూపడం లేదు. రాత్రికి రాత్రే ఇసుకను సరిహద్దులు దాటించేస్తున్నారు. అధికారపార్టీ అండదండలు ఉండటంతో పోలీసులూ పట్టించుకోవడంలేదు. ఇసుక దొరక్క స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.

రైతులపైనే కేసులు పెడతామని బెదిరింపు

చిత్తూరు మండలం అనంతాపురం రీచ్‌లో ఇష్టానుసారంగా ఇసుక తవ్వేస్తున్నారని, భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయని గతేడాది రైతులు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, వైసీపీ నేతలు రంగంలోకి దిగారు. రైతులపైనే కేసులు పెడతామని బెదిరింపులకు దిగారు. భారీ వాహనాల్లో ఇసుక తరలిస్తుండటంతో గ్రామీణ రోడ్లు పాడైపోయాయని ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇసుక కొనుక్కోలేక..!



టీడీపీ ప్రభుత్వంలో ఇల్లు మంజూరైంది. కడగాలు వరకు వేశాను. అంతలో ఎన్నికలు వచ్చి వైసీపీ అధికారంలోకి వచ్చింది. గోడలు ఎక్కించాను. బిల్లు మంజూరు చేయాలని ప్రజాప్రతినిధులను అడిగితే టీడీపీలో మంజూరైంది కదా.. బిల్లు కూడా టీడీపీ అధికారంలోకి వచ్చాకే తీసుకో అని చెప్పారు. అప్పు చేసి పూతపనైనా చెద్దామనుకుంటే ట్రాక్టరు ఇసుక రూ.3500 అంటున్నారు. అంత డబ్బులు పెట్టి ఇసుక కొనలేక, మొండి గోడలతో పనులు ఆపేశాను.

- సుధీర్, అనంతాపురం

కడగాలుతోనే ఆపేశా

ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసినా ఇసుక ధరల వల్ల పునాది వేసి ఆపేశాను. టీడీపీ ప్రభుత్వంలో రూ.800 ఇస్తే ట్రాక్టర్ ఇసుక వచ్చేది. ఇప్పుడు రూ.3500 అడుగుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు ఇసుకకే సరిపోయేలా ఉంది. దీంతో ఏం చేయాలో తెలియక కడగాలుతోనే నిర్మాణ పనులు నిలిపేశాం.

- వేలుమురుగన్, కుర్చివేడు కాలనీ



సేవా దృక్పథమున్న నాయకుడిని అభ్యర్థిగా ఖరారు చేయడంతో చిత్తూరు టీడీపీ పుంజుకుంది. నియోజకవర్గంలో సీనియర్ నాయకుల చేరికతో పార్టీ బలోపేతమైంది. జనసేన, బీజేపీల పొత్తు శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఫుల్ జోష్‌తో గెలుపుపై గురిపెట్టింది. అదే సమయంలో వైసీపీ శిబిరంలో విజయంపై ధీమా సడలింది.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

గెలుపుపై 'గురజాల' గురి

● ట్రస్ట్ సేవలతో కూడగట్టుకుంటున్న ప్రజాదరణ ● అందరినీ కలుపుకొంటూ వడివడిగా ప్రచారం
● నేరచరిత్ర విజయానందరెడ్డికి ప్రతికూలం ● డీలా పడిన వైసీపీ శిబిరం

చిత్తూరు వర్తమానం

గురజాల దూకుడు



గుడిపాల మండలానికి చెందిన గురజాల జగన్మోహన్ బెంగళూరులో రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో స్థిరపడ్డారు. ఏడాది కిందట చిత్తూరుకు తిరిగి వచ్చి జీజేఎం ట్రస్టు ఆధ్వర్యంలో సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటారనే పేరు సంపాదించారు. ఇది ఆయనకు ప్రధానమైన సానుకూలాంశం. చంద్రబాబు, లోకేశ్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పే ఆయన పార్టీలో పదవిని ఆశించకుండా పని చేస్తూ వచ్చారు. ఆరుగురు నేతలు టీముగా ఏర్పడి, తమలో ఎవరికి టికెట్ వచ్చినా కలసి పనిచేస్తామనే ఒప్పందంతో ప్రచారంలోకి దిగారు. సేవా కార్యక్రమాలకు గుర్తించి టీడీపీ అధిష్ఠానం గురజాలకు టికెట్ ఇచ్చింది. టికెట్ వచ్చాక నియోజకవర్గంలోని నాయకులందరినీ కలుపుకొన్నారు. సానుకూల వైఖరి, మాటతీరుతో ఆకట్టుకుంటున్నారు. అభ్యర్థిపరంగా అనుకూలతలు పార్టీ కేడర్‌ను ఉత్సాహంగా పనిచేసేలా చేస్తున్నాయి. ఈసారి చిత్తూరులో టీడీపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా వీరంతా ముందుకు కదులుతున్నారు. ఒకప్పుడు నియోజకవర్గంలో తమ ముద్ర వేసిన సీనియర్ నాయకులంతా పార్టీ విజయానికి చొరవ చూపుతున్నారు. ఇప్పటికే దొరబాబు, చంద్రప్రకాష్, కటారి హేమలత, కాజూరి బాలాజీ, గుడిపాల బాలాజీ, వసంత్‌కుమార్, ఆయా మండలాల అధ్యక్షులు పార్టీ గెలుపు కోసం పనిచేస్తున్నారు. గురజాలను అభ్యర్థిగా ప్రకటించాక మాజీ ఎమ్మెల్యే సీకేబాబు, ఏఎస్ మనోహర్.. కూటమిలో భాగంగా జనసేన నుంచి ఆరణి శ్రీనివాసులు వర్గం, బీజేపీ నుంచి మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌పీ వెంకటేశ్వర చౌదరి తదితరులు టీడీపీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నారు.

తెరపైకి విజయానందరెడ్డి నేరచరిత్ర



జీడీనెల్లూరు నియోజకవర్గం ఎస్‌ఆర్‌పురం మండలానికి చెందిన వైసీపీ అభ్యర్థి విజయానందరెడ్డి ఎర్రచందనం స్మగ్లర్‌గానే చిత్తూరు ప్రజలకు పరిచయం. ఇటీవల దాఖలు చేసిన నామినేషన్ అఫిడవిట్‌లోనూ తనపై 12 ఎర్రచందనం అక్రమ రవాణా కేసులు, ఓ మద్యం అక్రమ రవాణా కేసు ఉన్నట్లు ఆయనే ప్రకటించడం విశేషం. 2014లో ఆయన పీలేరు సబ్‌జైలుతో పాటు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్నారు. 2019 ఎన్నికల్లో ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా గెలిచినా, ఆయనకు వ్యతిరేకంగా ఉంటూ.. పవర్ సెంటర్‌గా మారారు. ఈసారి టికెట్ కోసం ముందు నుంచే ప్రణాళికలు రచించారు. దీని కోసం ప్రజాకర్షక కార్యక్రమాలు చేపట్టినా.. అదంతా అక్రమ సంపాదనే కదా అని చిత్తూరు ప్రజలు భావిస్తున్నారు. విజయానందరెడ్డికి టికెట్ వచ్చాక సిటింగ్ ఎమ్మెల్యే ఆరణి జనసేనలో చేరారు. మరికొందరు ప్రధాన నేతలు వైసీపీలోనే ఉన్నా.. ఆ పార్టీ విజయానికి చిత్తశుద్ధితో కృషి చేయడం లేదంటున్నారు. చాలామంది వైసీపీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఆయన అభ్యర్థిత్వాన్ని అంగీకరించకలేక పోతున్నట్లు ఆ పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

చల్లా కుటుంబంలో ముచ్చటగా మూడోతరం



సీకే నారాయణరెడ్డి



ప్రభాకర్‌రెడ్డి



రామచంద్రారెడ్డి

పుంగనూరు, ఏప్రిల్ 21: తన కుటుంబంలో మూడో తరం తరపున పోటీకి సిద్ధమయ్యారు చల్లా రామచంద్రారెడ్డి. తాత, తండ్రి తరహాలో తానూ చట్టసభకు ఎన్నికై వారసత్వం సత్తా చాటాలని కృతనిశ్చయంతో ఉన్నారు. 1962లో రొంపిచెర్లకు చెందిన సీకే.నారాయణరెడ్డి (చల్లాబాబు తాత) పీలేరు నుంచి సీపీఐ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.ఆ తర్వాత ఆయన కుమారుడు ప్రభాకర్‌రెడ్డి 1983, 1985 ఎన్నికల్లో టీడీపీ తరపున రెండు సార్లు పీలేరు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ప్రభాకర్ రెడ్డి మృతితో ఆయన కుమారుడు రామచంద్రారెడ్డి 1989లో పీలేరు టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతిలో ఓటమి చెందారు. తర్వాత పీలేరు టీడీపీ పగ్గాలు జీవీ శ్రీనాథరెడ్డికి దక్కడంతో చల్లాబాబు కుటుంబం రొంపిచెర్ల రాజకీయాలకే పరిమితమైంది. ఎంపీపీ, టీటీడీ సభ్యుడు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ డైరెక్టర్‌గా, ఉమ్మడి చిత్తూరు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేసిన రామచంద్రారెడ్డి, రెండేళ్ల క్రితం పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. నియోజకవర్గాల పునర్విభజనతో రొంపిచెర్ల పుంగనూరు పరిధిలోకి వచ్చింది. ప్రస్తుత ఎన్నికల్లో పుంగనూరు నుంచి పోటీచేసే అవకాశం ఆయనకు వచ్చింది. పూర్వపు ప్రత్యర్థి పెద్దిరెడ్డిపైనే తలపడుతున్నారు. తాత, తండ్రి తరహాలో తానూ గెలుపొంది మూడోతరం రాజకీయ వారసత్వం నిలబెట్టాలని బాబు ఉత్సాహంగా ఉన్నారు.

ఎస్ఈబీ అధికారుల విస్తృత దాడులు

● భారీగా కల్తీకల్లు స్వాధీనం.. ఐదుగురు అరెస్టు


నిందితుడి అరెస్టు చూపుతున్న ఎస్ఈబీ పోలీసులు

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 21: మదనపల్లె పట్టణ శివారుల్లోని బీకేపల్లె లక్ష్మీనగర్‌లో కల్తీ కల్లు విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్ఈబీ అధికారులు పట్టుకుని అతని వద్ద నుంచి 245 లీటర్ల కల్తీకల్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఈబీ సీఐ రమేశ్‌రెడ్డి వివరాల మేరకు.. శనివారం సాయంత్రం బీకేపల్లె లక్ష్మీనగర్ నివాసి ఎన్.రెడ్డి ఆంజినేయులు(33) కల్తీ కల్లు విక్రయిస్తుండగా అరెస్టు చేసి అతని వద్ద 245 లీటర్ల కల్తీకల్లు స్వాధీనం చేసుకున్నారు. ఇతనికి కల్లు సరఫరా చేసిన చిత్తూరుకు చెందిన జి.పాపయ్యశెట్టిపై కేసు నమోదు చేశారు. అలాగే మదనపల్లె మండలం చిప్పిలి గ్రామంలో కె.నజీర్(40) 24 టెట్రాప్యాకెట్ల కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా అరెస్టు చేశారు. దీంతో పాటు డీటీఎఫ్ ఎస్ఐ హేమకుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలోని ఓ ప్రైవేటుస్కూల్ వెనుక ప్రాంతంలో బెల్టుషాపు నిర్వహిస్తూ ఆంధ్ర మద్యం విక్రయిస్తున్న పి.గిరీష్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 22 బాటిళ్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు వేంపల్లె పంచాయతీ కొండమీద తాండాలో నాటుసారా తయారు చేస్తున్న బాలాజీ(50), శంకర్‌నాయక్(45)లను అరెస్టు చేసి బెల్లం ఊటను ధ్వంసం చేశామని ఎస్ఈబీ సీఐ వెల్లడించారు. నిందితులను కోర్టులో హాజరు పరచి రిమాండుకు పంపామన్నారు.

వడదెబ్బకు గురైన ఏఎస్ఐ

కురబలకోట, ఏప్రిల్ 5: వడదెబ్బకు గురై ఏఎస్ ఐకి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం మండలంలో జరిగింది. మదనపల్లె ట్రాఫిక్ ఏఎస్ ఐగా పని చేస్తున్న సుబ్రమణ్యం తంబళ్లపల్లెలో ఎన్నికల విధులకు హాజర య్యేందుకు ద్విచక్రవాహనంలో బయలుదేరి వెళుతుండగా మార్గమధ్యంలోని ముదివేడు క్రాస్ వద్దకు చేరుకోగానే వడదెబ్బ సోకి సొమ్మసిల్లి రోడ్డుపై పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని అదే మార్గంలో వస్తున్న లోకేష్ అనే యువకుడు తన వాహనంలో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పీలేరు కవులకు ఘనసన్మానం

పీలేరు, ఏప్రిల్ 21: పీలేరుకు చెందిన కవులు సరస్వతి శ్రీరాములు రాజు, జలకనూరి మురళీధర రాజుకు చిత్తూరు జిల్లా వి.కోటలో ఆదివారం ఘన సన్మానం జరిగింది. వి.కోటలోని కళాభారతి ఫౌండేషన్, అమ్మాక్స్ మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఉగాది కవి సమ్మేళనం జరిగింది. ఈ కవి సమ్మేళనంలో పాల్గొన్న వారంతా క్రోధి నామ సంవత్సరంపై కవితలను వినిపించారు.

పుష్పం..పత్రం సమర్పయామి

● వేడుకగా పట్టాభిరాముడి పుష్పయాగం ●పులకించిన పట్టాభిరామాలయం ● మార్మోగిన భక్తుల రామనామస్మరణం


పుష్పాలను ప్రదర్శనగా తీసుకొస్తున్న టీటీడీ అధికారులు,అర్చకులు


పట్టాభిరాముడికి పుష్పయాగం నిర్వహిస్తున్న అర్చకులు

వాల్మీకిపురం, ఏప్రిల్ 21: వాల్మీకిపురం పట్టాభిరాముడి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు ఆదివారం టీటీడీ ఆధ్వర్యంలో సీతా సమేత పట్టాభిరాముడికి పుష్పయాగం వేడుకగా నిర్వహించారు. విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, ఆలయంలోని మూలవర్లకు అభిషేకం, అర్చన, తోమాలసేవలతో ప్రత్యేక పూజలు జరిగాయి. భోగోత్సవ మూర్తులైన సీతారామలక్ష్మణులకు ఆలయ మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛరణలు, విశేష భక్తజనం నడుమ స్నపనతిరుమంజనం వేడుకగా సాగింది. సాయంత్రం ఆలయంలో విశేషాలంకరణలతో తీర్చి దిద్దిన వేదికపై విశేషాలంకృతులైన సీతాలక్ష్మణ సమేత పట్టాభిరాముడిని ఆశీనులు గావించారు. టీటీడీ నుంచి తీసుకొచ్చిన వివిధ రకాల పుష్పాలకు పూజలు నిర్వహించి పుర వీధులలో ప్రదర్శనగా తీసుకువచ్చి పట్టాభిరాముడి పుష్పయాగం పట్టం కన్నుల పండువగా సాగింది. స్థానిక ప్రముఖులు పాల్గొనగా ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు పుష్పాలను, తీర్థప్రసాదాలను అందజేశారు. పుష్పయాగంతో రాముడి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. వైభవంగా ఉత్సవాలు నిర్వహించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమాలలో టీటీడీ డిప్యూటీ ఈవో వరలక్ష్మి,ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, ఆలయ అధికారులు కృష్ణమూర్తి, నాగరాజు, అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, కృష్ణప్రసాద్, కృష్ణరాజు, భాషికాచార్యులు, రామ్ గోపాల్ బృందం, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కన్నుల పండువలా కోదండరాముడి రథోత్సవం

కురబలకోట, ఏప్రిల్ 21: మండలంలోని కురబలకోటలో వెలసిన కోదండరామ ఆలయంలో స్వామి వారి రథోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండువలా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన తిరుణాల ఆదివారం సాయంత్రం ముగిసింది. రథోత్సవం సందర్భంగా భక్తుల గోవింద నామ స్మరణలతో మార్మోగింది. ఈ తిరుణాలకు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటుగా కర్ణాటకకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంతం కిటకిలాడింది. కాగా శనివారం రాత్రి గరుడోత్సవ వేడుకలను నిర్వహించారు. అలాగే ఆలయ పండితులు సీతాసమేత కోదండరాముడిని ప్రత్యేకంగా అలంకరించి సాంప్రదాయబద్ధంగా కల్యాణోత్సవం నిర్వహించారు. తిరుణాలకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సిబ్బంది ఏర్పాట్లను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన చాందినీ బండ్లను ఊరేగించారు. పలువురు భక్తులు మజ్జిగ, పానకాలను పంపిణీతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కామకోటి ప్రసాదరావు, రాఘరావు, వీఆర్‌వో అంజికుమార్, విష్ణుప్రసాద్, సుధాకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కురబలకోటలో రథోత్సవం


వైభవంగా సీతారాముల కల్యాణం


అలంకరణలో స్వామి వారు

కలకడ, ఏప్రిల్ 21:మండలంలోని ఎర్రకోటపల్లె రామాలయంలో శనివారం రాత్రి సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి గ్రామస్థుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి నుంచి ఆదివారం వేకువజాము వరకు ఉత్సవమూర్తులను పురవీధులలో ఊరేగించారు. పలువురు భక్తులు కొబ్బరి కాయలు సమర్పించి తీర్థప్రసా దాలను స్వీకరించారు.

కూటమి పథకాలతో ప్రజలకు లబ్ధి


ప్రజలకు పథకాలను వివరిస్తున్న సర్పంచ్ అలివేలమ్మ

కలకడ, ఏప్రిల్ 21:ప్రజలకు టీడీపీ, జనసేన, బీజేపీ ప్రకటించిన పథకాలతో అన్ని విధాలా లబ్ధి చేకూరుతుందని రాతిగుంటపల్లె సర్పంచ్ అలివేలమ్మ పేర్కొన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పంచాయతీ పరిధిలోని ఎగువ, దిగువ బట్టవారిపల్లె, బీసీ, శ్రీనివాస కాలనీలో బాబుష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింట కరపత్రాలను అందజేసి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాజంపేట పార్లమెంట్, పీలేరు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి అంకితాభాంతంతో పని చేసే నల్లారి సోదరులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పొత్తూరి శ్రీకాంత్, కోనేని ఆనంద్‌నాయుడు, పివినాయుడు, వసంతనాయుడు, జనార్ధన్ నాయుడు, సురేష్, రెడ్డెప్పనాయుడు, శేఖరయ్య, కేశవులు, శ్రీనివాసుల నాయుడు, శ్రీనాథ్, రాహుల్, గోపి, రెడ్డిశేఖర్, మణి, దమోదర్‌నాయుడు, సుధాకర్‌నాయుడు, పూర్ణచంద్రనాయుడు, పురుషోత్తం, అనుదీప్, గురయ్యలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష


ప్రవేశ పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో గౌస్‌ఫీర్, ప్రిన్సిపాల్ శివకుమారి

పెద్దతిప్పసముద్రం ఏప్రిల్ 21 :పీటీఎంలోని ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశానికి జరిగిన ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎంఈవో గౌస్‌ఫీర్, పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమారి తెలిపారు. ఆదివారం జరిగిన 6వ తరగతి ప్రవేశ పరీక్షలు రాయడానికి 103 మంది విద్యార్థులకు గానూ 96 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాసినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలు విజయవంతం చేసినందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తంబళ్లపల్లెలో: తంబళ్లపల్లె మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశాలకు ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 వరకు తంబళ్లపల్లె మోడల్‌స్కూల్‌లో పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 138 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 107 మంది హాజరైనట్లు చీఫ్ ఎగ్జామినర్ హేమంత్‌కుమార్, డిపార్ట్‌మెంట్ అధికారి నాగసుబ్బరాయుడు తెలిపారు.

ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్ష పదవికి సురేశ్ రాజీనామా

పీలేరు, ఏప్రిల్ 21: ఏపీ ఎంఆర్‌పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దొడ్డి సురేశ్ మాదిగ ఆదివారం తన పదవికి రాజీనామా చేశారు. అధ్యక్ష పదవితోపాటు అందులో ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేసినట్లు సురేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మాదిగలకు గౌరవం, అనేక హక్కులు సాధించి పెట్టింది మందకృష్ణ మాదిగేనన్నారు. కొన్ని అపోహల వల్ల తాను వైసీపీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఏపీ ఎంఆర్‌పీఎస్‌లో చేరానని, అయితే ఆ సంస్థ మాదిగ అభివృద్ధి, సంక్షేమం కోసం కాకుండా వైసీపీ అభివృద్ధి, ముఖ్యమంత్రి జగన్ అజెండా అమలుకు పనిచేస్తుండడంతో రాజీనామా చేశానన్నారు. ఇటీవల మందకృష్ణ మాదిగను కలిసి తన తప్పును ఒప్పుకున్నానని, ఆయన పెద్దమనస్సుతో క్షమించి తనను మరోమారు ఎంఆర్‌పీఎస్‌లోకి తీసుకునేందుకు అంగీకరించారన్నారు. ఇకపై తాను ఎంఆర్‌పీఎస్‌లో పనిచేస్తూ మాదిగల అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయండి

●మాజీ సీఎం, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి

గుర్రంకొండ, ఏప్రిల్ 21:టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థుల గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని మాజీ సీఎం, రాజంపేట పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గుర్రంకొండలో ఆదివారం ఆయన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతి బూత్‌లో ఉమ్మడి అభ్యర్థులకు మెజారిటీ వచ్చేలా కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేయాలన్నారు. ఇందులో భాగంగా అభ్యర్థుల గుర్తులను ప్రజల్లోకి బాగా తీసుకెళ్లాలన్నారు. ఈ ఇరవై రోజులు ప్రజలతో ఉంటూ అభ్యర్థుల గెలుపునకు పని చేయాలన్నారు. అలాగే ఈ నెల 24న రాజంపేట పార్లమెంట్ బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా తాను నామినేషన్ వేస్తున ట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఇంతియాజ్ అహ్మద్, నౌషాద్ అహ్మద్, మూర్తిరావు, జ్యోతిరెడ్డి, దేవిక, రామాంజులు, హరిప్రసాద్‌నాయుడు, మేకల చలపతి, రెడ్డిసుబ్బరాయుడు, నాగేంద్ర, ఏజాజ్ అహ్మద్, రెడ్డెప్ప, మహాత్మారెడ్డి, ద్వారక, నక్కా సతీష్, సుంకర శేఖర్, మురళీ, కాంత్రి, సుధాకర్, విజయ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం కావాలని కొండ్రెడ్డి పూజలు


కొనగంటి గంగమ్మకు పూజలు చే స్తున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మద్దిరెడ్డి కొండ్రెడ్డి

పెద్దతిప్పసముద్రం ఏప్రిల్ 21 :రాష్ట్రంలో ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుతూ ఆదివారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మద్దిరెడ్డి కొండ్రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలసి మద్దయ్యగారి పల్లె సమీపంలో వెలసిన కొనగంటి గంగమ్మ (సూలల గంగమ్మ) ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి విజయం సాధించాలని, తంబళ్లపల్లెలో రౌడీల పాలన పోవాలని ఆయన అమ్మవారిని కోరారు. ఆయన వెంట టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

మేమంతా.. ఆయన వెంటే ఉంటాం..

నిమ్మనపల్లి, ఏప్రిల్ 21: టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ అడుగు జాడల్లో తామంతా నడుస్తామని టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరమణ. మాజీ ఎంపీపీ రెడ్డెప్పరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎస్‌వీఆర్ కాళ్యాణ మండపంలో నిమ్మనపల్లి టీడీపీ క్యాడర్‌తో సమావేశంలో నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ దొమ్మపాటి రమేష్ ఆధ్వర్యంలో దాదాపు 10ఏళ్లుగా కలసి నడిచామన్నారు. తాము అందరూ రమేష్ సూచల మేరకే పనిచేస్తామని తేల్చి చెప్పారు. ఒక వేల ఉమ్మడి టీడీపీ అభ్యర్థి షాజహాన్‌బాషాకు మద్దతు ఇవ్వాలని తెలిపినా అందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కో-ఆప్షన్ మెంబరు సుదాకర్‌రావు, మాజీ జడ్పీటీసీ వసంతమునిరత్నం, నాయకులు విజయ్, చినబాబు, శంకర, భూపతి, లక్ష్మన్న, చెంద్రాయుడు, కేశవ, వెంకటరమణ, చంద్ర, శ్రీనివాసులు, క్రిష్టప్ప, మురలి, జగన్, సూర్యప్రకాష్, చెన్నూ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేది ప్రధాని నరేంద్రమోదీనే..


ఎన్‌డీప అభ్యర్థుల గెలుపుకు ప్రచారం చేస్తున్న బీజేపీ, టీడీపీ నాయకులు

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 21: పదేళ్లుగా పంట నష్టాల్లో కూరుకుపోయిన రైతులను ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా ఆదుకున్నది ప్రధాని నరేంద్రమోదీనే అని బీజేపీ కిసాన్‌మోర్చా రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి ఓసూరి కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లె మండలం సీటీఎం గ్రామంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రధాన మంత్రి ఫసల్ యోజన బీమా పథకం కింద నిధులు మంజూరు చేసినా వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా నిధులు విడుదల చేయలేదన్నారు. ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులైన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని, మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషాను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెడ్డిరామ్‌ప్రసాద్, క్లస్టర్ ఇన్‌చార్జులు చల్లా నరసింహులు, చల్లా శ్రీనివాసులు, కోసూరి వేమన్న, మద్రాస్ నటరాజ్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

● ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు నరేంద్రబాబు మాదిగ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు నరేంద్రబాబు మాదిగ

ములకలచెరువు, ఏప్రిల్ 21: మాదిగలను రాజకీయ, ఆర్థిక, సంక్షేమ రంగాల్లో తీవ్రంగా అనగదొక్కిన జగన్ నాయకత్వంలోని వైసీపీని ఓడించి మాదిగలకు అండగా నిలబడ్డ ఎన్డీఏ కూటమి పార్టీలైన బీజేపీ, టీడీపీ, జనసేన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు నరేంద్రబాబు మాదిగ పిలుపు నిచ్చారు. ములకలచెరువులో ఆదివారం జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ దృక్పథంతో సామాజిక న్యాయ స్ఫూర్తితో నడుస్తున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని గౌరవించకుండా దెబ్బతీయాలని కుట్రలు చేసి మాదిగల బిడ్డల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన సీఎం జగన్‌ను రాజకీయ సమాధి చేస్తామని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి 25వేల ఉద్యోగాలు, వేల సంఖ్యలో ఉన్నత విద్యా అవకాశాలను టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కల్పించారన్నారు. అన్ని రంగాల్లో మాదిగల అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని, హక్కులను కాపాడడానికి ఎన్డీఏ కూటమి గెలుపు కోసం ప్రతి మాదిగ బిడ్డ ముందుకురావాలన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్సీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపాల్, నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు ప్రతాప్‌కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము చిన్నా, జిల్లా అధ్యక్షుడు రవీంద్రమాదిగ, సీనియర్ నాయకులు వెంకటప్ప, భవానీ వెంకటేష్, రమణ, మల్లికార్జున, చంద్ర, పులికల్లు చంద్ర, రవీ, కుమార్, కృష్ణప్ప, సుధాకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డీఏ అభ్యర్థులను గెలిపించాలి

●తెలగ, బలిజ, కాపు యాక్షన్‌కమిటీ కన్వీనర్ రాము



సమావేశంలో మాట్లాడుతున్న తెలగ, బలిజ, కాపు దక్షిణ భారతదేశ యాక్షన్‌కమిటీ కన్వీనర్ దాసరి రాము


మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 21: సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డీఏ అభ్యర్థులను గెలిపించాలని తెలగ, బలిజ, కాపు దక్షిణభారతదేశ యాక్షన్ కమిటీ కన్వీనర్ దాసరి రాము బలిజ కులస్థులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సొసైటీకాలనీలోని బీజేపీ పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని, మదనపల్లె కూటమి అసెంబ్లీ అభ్యర్థి ఎం, షాజహాన్ బాషాను ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించి చట్టసభలకు పంపాని కోరారు. ఎంపీ మిధున్‌రెడ్డి పవన్‌కళ్యాణ్‌ను ఓడించడంలో కీలకపాత్ర వహిస్తున్నారని, ఇలాంటి వ్యక్తిని రాజంపేట పార్లమెంట్‌లో అందరూ కలిసి ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ప్రసాద్, శ్రీకాంత్‌నాయుడు, మున్సిగోపాలకృష్ణ, ఆకుల కృష్ణమూర్తి, జనసేన నాయకులు శ్రీరామరామాంజనేయులు, జంగాల శివరామ్, దారం అనితా, బీజేపీ నాయకులు కిరణ్‌కుమార్, పూలనా గరాజ, టీడీపీ నాయకురాలు శ్యామల రాయల్, సూర్యానారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డీఏ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 21: ఎన్‌డీఏ అభ్యర్థుల గెలుపు కోసం మదనపల్లె మండలం సీటీఎం గ్రామంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంతో సమన్యాయం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నేత ఓసూరి కిరణ్‌కుమార్, టీడీపీ నాయకుడు నరసింహులు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే మహిళా శక్తికి తోడ్పాటు


పీలేరు ప్రచారం చేస్తున్న నల్లారి తనూజా రెడ్డి, నల్లారి షమా రెడ్డి


కలికిరిలో ప్రచారం చేస్తున్న టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు

పీలేరు, ఏప్రిల్ 21: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రంలోని మహిళా శక్తికి పూర్వ వైభవం వస్తుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజా రెడ్డి, కోడలు నల్లారి షమా రెడ్డి తెలిపారు. టీడీపీ, జనసేన శ్రేణులతో కలిసి ఆదివారం వారు పీలేరు పట్టణం ఇందిరమ్మ కాలనీలో నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు మహిళలకు ఆస్తిలో సమాన వాటా, 33 శాతం రిజర్వేషన్లు, మహిళా విద్య కోసం తిరుపతిలో పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ చంద్రబాబునాయుడు దేశంలో ఎక్కడా లేని విధంగా డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చారన్నారు. వృత్తి విద్యా కోర్సుల్లో విద్యార్థినులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించారన్నారు. చంద్రబాబు దూరదృష్టి కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన లక్షలాది మంది యువతులు దేశ, విదేశాల్లో సాఫ్ట్‌వేర్ రంగంలో రాణిస్తూ తమ కుటుంబాలను ఉన్నత స్థాయి చేర్చారన్నారు. అయితే గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో మహిళా సంక్షేమం పూర్తిగా గాడి తప్పిందని, వైసీపీ నాయకులు కావాలనే విపక్ష నేతల కుటుంబాల్లోని మహిళలను టార్గెట్ చేస్తూ కువిమర్శలు చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. ప్రభుత్వ విధానాలకు ప్రశ్నించిన మహిళలపై కేసులు కూడా నమోదు చేసి వేధిస్తున్నారన్నారు. మహిళా శక్తిని మళ్లీ పునరుత్తేజం చేయాలన్న లక్ష్యంతో చంద్రబాబు నాయుడు 'మహాశక్తి' పథకం తెచ్చారన్నారు. ఆయన ముఖ్యమంత్రి కాగానే ఆ పథకంలో పేర్కొన్న అంశాలన్నీ అమలు చేస్తారన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో మహిళలు టీడీపీకి ఓటు వేయడమే కాకుండా తమ కుటుంబసభ్యుల ద్వారా కూడా వేయించి పీలేరు ఎమ్మెల్యేగా నల్లారి కిశోర్ కుమార్ రెడ్డిని, ఎంపీగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు యల్లెల రెడ్డప్ప రెడ్డి, కంచి సూరి, పురం రెడ్డమ్మ, రెడ్డిరాణి, స్వర్ణ, లక్ష్మీ కాంతమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి

కలికిరి, ఏప్రిల్ 21: మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం కూటమి అసెంబ్లీ అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని, కూటమి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిలను గెలిపించాలని ఎన్డీయే పార్టీ నాయకులు కోరారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు ఉమ్మడిగా ఆదివారం పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్, మోదీ అభివృద్ధి పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ అంద జేశారు. కలికిరి మొరవ, కట్టకిందపాలెం, కొత్తపేటవీధి, టీటీరోడ్డు, టెలిఫోన్ ఎక్స్ఛేంజి రోడ్డు, రెడ్డివారిపల్లె, పొట్టేకులవారిపల్లె, అండేకురవపల్లె గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ నల్లారి ఆనందరెడ్డి, కలికిరి సర్పంచు ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, మాజీ సర్పంచులు నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, అం జమ్మ, మాజీ జడ్పీటీసీలు నల్లారి చంద్రకుమార్‌రెడ్డి, మాలతి, మారుతీరె డ్డి, జనసేన అస్లామ్, రమేష్, వెంకటనారాయణరెడ్డి, సహదేవరెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, కేవీరెడ్డి, విజయకుమార్ రెడ్డి, వెంకటరెడ్డి, తిప్పారెడ్డి, వర్మ, అక్బర్, శీన, శేషాద్రి, చంద్రారెడ్డి, రాజేష్, అబ్దుల్, లేపాక్షి అస్లాం, రాంబాబు పాల్గొన్నారు.